ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

17.8.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 69 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



## ఉద్యమకారులనుకనే వాళ్లకు
# వేలకోట్లు ఎక్కడివి?
### అసలైన ఉద్యమకారులు తాము ఉద్యమకారులమని చెప్పకోలే



**గాలి ప్రణాళికలతో దేశాన్ని ఏలాలలని చూశారు**
**కక్షల కోసం రాజకీయాలు వాడుకునే స్థాయిలో లేను**
**అందెశ్రీ హసిత భాష్పాలు పుస్తకావిష్కరణలో సీఎం**

**హైదరాబాద్, ఆగస్టు 16:** తెలంగాణ ఉద్యమంలో ఆనాటి నుంచి నేటి వరకు అసలైన ఉద్యమకారులు ఎవరు కూడా తాము ఉద్యమకారుణ్ణి అని చెప్పుకో లేదని, కొద్ది మంది ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకి టీవీలు, పేపర్లు, వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తనకు అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు గాలికి అనుకూలంగా ప్రణాళికలు వేసుకుని, దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో తెలంగాణ పేరు, పేగు బంధాన్ని తెంచుకున్నారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి అన్నారు. తాను ఎవరిని కూడా శత్రువుగా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వాళ్లకు స్థాయి ఉండాలని అన్నారు.

మిగతా 2 లో



## కూలవరం అనగలరా?
- అక్కడో నీతి.. ఇక్కడో నీతా
- కాళేశ్వరం ప్రాజెక్టును ఎందుకు రిపేర్ చేయరు
- బీజేపీ, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ కేటీఆర్

03

## కాళేశ్వరం, మేడిగడ్డ
# కూల్చే కుట్రలు
కేసు నమోదైనా ఎందుకు పురోగతి లేదు
సీబీఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి
బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్




03

కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్‌ఎస్ సీనియర్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి, కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.



03

## క్రమశిక్షణ కమిటీకి రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం
మార్వాడీలను వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదు
పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

# మరింత అప్రమత్తం అవసరం
- ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలి
- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- ప్రజల వినతులను వెంటనే పరిష్కరించాలి
- భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సూచన

02



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి
సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మ

02





## హాస్టల్ నిర్వాహకుడిపై మహిళల దాడి

02

## నక్సల్స్ ముక్త్ భారత్ మా ధ్యేయం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- 'నక్సల్స్ నరమేధం-మేధోమథనం' చర్చకు హాజరు

మిగతా 3 లో



# విస్తారంగా వానలు
- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఆదిలాబాద్‌లో దంచికొడుతున్న వాన
- సింగూరు గేట్లు ఎత్తడంతో మూసుకున్న వనదుర్గామాత ఆలయం

తెలంగాణకు భారీ వర్షసూచన

02






## రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఈసీ
మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే ఛాన్స్

రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధం అవుతోంది. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.

04

# లాపతా ఓట్
- ఓట్ల చౌర్యంపై మరోసారి రాహుల్ వ్యంగ్యాస్త్రాలు
- ఎక్స్‌లో నిమిషం నిడివి వీడియో విడుదల
- నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర
- సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన

04

ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు- హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు.




## నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా
రేపు ప్రధాని మోడీతో భేటీ

భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.



03

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఉద్యమకారులకు వేలకోట్లు ఎక్కడివి?

మొదటి పేజీ తరువాయి

2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవి అందేశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని అన్నారు. ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తిగా గూడ అంజన్న, దాశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరెటి వెంకన్న లాంటి కవులు నిలిచారని గుర్తు చేశారు. తనపై తనకు సంపూర్ణ నమ్మకం కలిగించి, కార్యోన్ముకిన్ని చేసి యుద్ధ రంగానికి సిద్ధం చేసిన వ్యక్తి శ్రీకృష్ణుడు అని అన్నారు. తాను కొంచెం ఓపెన్‌గా మాట్లాడు తానని, ఎక్కువ టైమ్ రాజకీయ కార్యక్రమాలకు ఇస్తానని, ఎందుకుంటే అక్కడ తాము మాట్లాడేదే ఫైనల్ ఉంటుందని అన్నారు. కానీ ఈ పుస్తకావిష్కరణలకు రావాలంటే పదంపదం ప్రిపేర్ అయ్యి రావాలని అన్నారు. కింది స్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చానని, ఇంత గొప్ప అవకాశాన్ని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఇచ్చారని అన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని, తనకు వాళ్ల మీద ప్రయోగిస్తే తనకంటే మూర్ఖుడు మరోకరు ఉండరని అన్నారు. తాను కర్మసిద్ధాంతాన్ని నమ్ముతానని, వాళ్ల పాపాన వాళ్లేపోతారని భావిస్తానన్నారు. తన గెలుపుతో గిట్టని వాళ్లకు దుఃఖం వచ్చిందని, తాను సంతకం పెడుతుంటే వాళ్లకు గుండెల్లో రాసినట్టు అయ్యిందని అన్నారు. అందాల పోటీల్లప్పుడు 109 దేశాల సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాటను పాడించామని, వాళ్లను తెలంగాణ తల్లి ముందు మోకరించామని అన్నారు. కట్టడాలు ఎవరైనా కట్టొచ్చని, అందమైన భవనాలు అభివృద్ధి కాదని, పేదలకు సొంత ఇళ్లు ఇచ్చి ఆత్మగౌరవం నిలబెడుతున్నామని అన్నారు.



ఒకనాడు సీఎంను చూడాలంటే గొప్ప సన్నివేశం. కానీ ఇప్పుడు ఎప్పుడైనా, ఎవరైనా కలవచ్చని అన్నారు. తాను జడ్పీటీసీ కాగానే కౌన్సిల్ వచ్చిందని, తర్వాత ఎమ్మెల్సీ అయ్యానని, తెలంగాణకి రెండో సీఎం అయ్యానని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం అన్నారు. తనకు రాజకీయాల్లో శత్రువులెవరూ లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తాను శత్రువుగా చూడాలన్నా ఆ వ్యక్తికి అంతటి స్థాయి ఉండాలని చెప్పారు. వ్యక్తిగత పగకోసం తన పదవిని అడ్డం పెట్టుకుంటే తనకన్నా మూర్ఖుడు ఇంకొకరు ఉండరని చెప్పారు. శత్రువులకు తన గెలుపే అసలైన శిక్ష అని అన్నారు. తాను కర్మ సిద్దాంతాన్ని నమ్ముతానన్న సీఎం రేవంత్.. ఎవడి పాపాలకు వాడే బలైపోతారని చెప్పారు. .తనకు అన్ని చట్ట సభల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని.. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరినప్పుడే అసలైన విజయం అని అన్నారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరని..సర్వం కోల్పోయినా లక్ష్యం వైపు వెళ్తారని చెప్పారు రేవంత్. ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకు అన్ని వేల కోట్లు- ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణతో పేగు బంధం,పేరు బంధం అన్ని తెంచుకున్నారని విమర్శించారు. దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో అన్నీ కోల్పోయారని అన్నారు.

# మరింత అప్రమత్తం అవసరం

- ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలి
- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- ప్రజల వినతులను వెంటనే పరిష్కరించాలి
- ప్రాణ, ఆస్తి నష్టం నష్టం జరుగకుండా చూడాలి
- భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సూచన



**హైదరాబాద్, ఆగస్టు 16 :** భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# తెలంగాణకు భారీ వర్షసూచన

**వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు**

**ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు**

**సింగూరు గేట్లు ఎత్తడంతో మూసుకున్న వనదుర్గామాత ఆలయం**






**హైదరాబాద్, ఆగస్టు 16:** తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు.. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. అవపరమైతే తప్ప జనాలను బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరో పదకొండు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసి.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో 3రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. జిల్లాలోని పలు జిల్లాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపిలేకుండా వాన పడుతున్నది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. సిరికొండ మండలం లో చికమాగన్ వాగు ఉప్పొంగింది. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నార్నూర్, గాదిగూడ మండలాల్లో లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలలో వర్షపునీరు చేరి జలమయమయ్యాయి. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారికే, అర్జుని, దాబా, మేడిగూడ, చిత్తగూడ, నార్నూర్‌లోని బాబేఝరి ప్రధాన రహదారులపై లో లేవల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి ఉమ్మడి మండలంలోని జనం ఇండ్లకే పరిమితమయ్యారు. అత్యవసర సమయంలోనే బయటికి రావాలని, సమస్యలుంటే నేరుగా సంబంధిత శాఖ లేదా డయల్ 100కి సమాచారం అందించాలని నార్నూర్ సీఐ పేందూర్ ప్రభాకర్ తెలిపారు. ఉట్నూరు మండలం దంతనపల్లి వద్ద రోడ్డుపై చెట్లు కూలిపడిపోయింది. దీంతో ఉట్నూరు నుంచి జన్నారం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్టుకు భారీగా వరద చేరడంతో గేట్లుఎత్తారు. వరద తాకిడితో ఏడుపాయల వనదుర్గా అమ్మవారి దేవాలయాన్ని మూసేశారు. వనదుర్గా మాత ఆలయాన్ని పూజారులు, అధికారులు మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు గేట్లు- ఎత్తడంతో అమ్మవారి ఆలయం వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ఉధృతి తగ్గిన తర్వాత ఆలయాన్ని తెరుస్తామని అధికారులు తెలిపారు. అప్పటి వరకూ రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతాయని వెల్లడించారు. ఏటా భారీ వరద పోటెత్తడంతో అమ్మవారి ఆలయాన్ని ఇలా మూసివేస్తారు.

# భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

**కిన్నరసానికి భారీగా వరదనీరు చేరిక**

**భద్రాచలం, ఆగస్టు 16:** గోదావరి పరివాహకంలో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం(ఇరశసశ-రశశెప) వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది. నీటిమట్టం శుక్రవారం ఉదయం 6 గంటలకు 23.6 అడుగులకు చేరింది. 12 గంటలకు 25.4, 4గంటలకు 26.3అడుగులకు చేరగా.. రాత్రికి 28 అడుగుల వరకు చేరే అవకాశం ఉన్నట్టు- అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా భద్రాచలం గోదావరి స్నానఘట్టాలపై నుంచి నీరు ప్రవహిస్తోంది. భక్తులు, పర్యాటకులకు తెలిసేందుకు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేశారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదనీరు చేరుతోంది. 404.70 అడుగులకు నీటి మట్టం పెరిగింది. మహబూబాబాద్ జిల్లాలోని పాకాల కొత్తగూడం నుంచి గుండాల, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగూడెం అటవీ ప్రాంతాల నుంచి జలాశయానికి 1,700 క్యూసెక్కుల చొప్పున నీరు చేరడంతో డ్యాం అధికారులు అప్రమత్తమయ్యారు. డ్యాం సామర్థం 407 అడుగులు కాగా 404.70 అడుగులకు నీరు చేరడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. జలాశయం దిగువ ప్రాంతం లో ఉన్న లోతట్టు- గ్రామాల ప్రజలు వాగులు దాటొద్దని హెచ్చరికలు జారీ చేశారు.



# వర్ష నష్టాలు జరక్కుండా చూడండి

**కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం**

**ఆర్ అండ్ బి అధికారులకు సూచన**

**అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 16:** తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 629 కిలో మీటర్లు రోడ్డు దెబ్బతిన్నట్లు- అధికారులు నివేదిక ఇచ్చినట్లు- చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు- పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు- మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు- పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు- చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు- వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్లు రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు- వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు కల్వర్టులు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద ఇంజినీర్లు విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అందుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల విభాగాలతో ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల**



**హైదరాబాద్, ఆగస్టు 16 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని, అది పార్టీ చూసుకుంటుందని అన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు- చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు. తామంతా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్ సహా స్థానిక నేతలు పాల్గొన్నారు.

# హాస్టల్ నిర్వాహకుడిపై మహిళల దాడి

**హైదరాబాద్, ఆగస్ట్ 16:** మాదాపూర్‌లో ఉమెన్స్ హాస్టల్ నిర్వాహకుడిపై మహిళలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. మాదాపూర్ ఇమేజ్ గార్డెన్ రోడ్డులో అర్ణవ్ ప్లాజాలో ఉన్న ఎన్‌పీపీ ఎగ్జిక్యూటివ్ ఉమెన్స్ హాస్టల్‌లో 16 ఏళ్ల బాలిక ఉంటోంది. బాలికపై హాస్టల్ నిర్వాహకుడు సత్య ప్రకాష్ లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ కొందరు మహిళలు ఆందోళనకు దిగారు. పూలకుండీలను ధ్వంసం చేసిన మహిళలు, సత్యప్రకాష్‌పై దాడికి దిగారు. హాస్టల్‌లో గొడవ జరుగుతోందని డయల్ 100కు సమాచారం రావడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితి అదుపు చేశారు. దాడికి పాల్పడిన మహిళలతో పాటు సత్య ప్రకాష్‌ను మాదాపూర్ పీఎస్‌కు తరలించారు. మైనర్ బాలికపై లైంగిక దాడి జరగలేదని, కావాలనే పథకం ప్రకారం తనపై దాడి చేశారని సత్య ప్రకాష్ ఆరోపించారు. అయితే కేసును విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.



నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పోలవరంను కూలవరం అనగలరా?

- అక్కడో నీతి.. ఇక్కడో నీతా
- కాళేశ్వరం ప్రాజెక్టును ఎందుకు రిపేర్ చేయరు
- బీజేపీ, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ కేటీఆర్





**హైదరాబాద్, ఆగస్ట్ 16:** కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై బీజేపీ నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నంచారు.జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం లోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని ప్రశ్నించారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరి పాలైనా, ఇటు తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

# కాళేశ్వరం, మేడిగడ్డ కూల్చే కుట్రలు

- కేసు నమోదైనా ఎందుకు పురోగతి లేదు
- సీబీఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్, ఆగస్టు 16:** కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. కావాలనే అక్కడ రిపేర్లు చేయకుండా, నీటిని ఎత్తపోయకుండా పడావుపెట్టారని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి, కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని ఆర్ఎస్పీ ఆరోపించారు. తెంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పట్ల సంచలన ఆధారాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 6:20 గంటలకు, మేడిగడ్డ పిల్లర్ల వద్ద భారీ శబ్ధాలు వచ్చాయని మేడిగడ్డ అసిస్టెంట్ ఇంజనీర్ రవికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు 2023 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఆ ఎఫ్ఐఆర్ పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్ఎస్పీ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారు. ప్రాజెక్టు పిల్లర్‌కు పగుళ్లు రావు.. క్రస్ట్ గేట్లకు వస్తే రావొచ్చేమో. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పిల్లర్లకు కూడా పగుళ్లు రావు.. ఉష్ణోగ్రత తేడాతో గోడలకు పగుళ్లు వస్తాయి కానీ కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్కటే 20వ నెంబర్ పిల్లర్‌కి క్రాక్ వచ్చిందంటే, కచ్చితంగా బ్లాస్ట్ జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఏమాత్రం వరద లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ ఎలా కుంగిపోయింది.. అది కూడా ఒక్క పిల్లరే ఎలా కుంగిపోతుంది. 2022లో రికార్డు స్థాయిలో వరదలు వచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు తట్టు-కున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది. కిషన్ రెడ్డి లేఖ రాయగానే ఎన్‌డీఎస్ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టు-కునిపోతే ఎందుకు ఎన్డీఎస్ఏ అక్కడికు వెళ్ళలేదు. మేడిగడ్డ వద్ద పేలుళ్ల శబ్దాలపై ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడటంలేదు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉండాలి. అసాంఘిక శక్తులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇంకా ఎవరైనా అనేది తేల్చాలి. ఈ ముగ్గురి మొబైల్ ఫోన్స్ డేటా చెక్ చేస్తే వెంటనే దొరికేవాళ్ళు . భూపాలపల్లి పోలీసులు అప్పుడు వెంటనే పిల్లర్ల శాంపిల్స్, భూమి శాంపిల్, అక్కడ ఉండే మీటర్ రీడింగ్స్, సిస్మిక్ డేటా, కాల్ డీ-టె-యిల్స్ తీసుకొని ఉండాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. పిల్లర్లకు ఎక్కడా క్రాక్ రాదని ఇంజనీరింగ్ నిపుణులు చెప్తున్నారు. దీని వెనుక రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉన్నారా లేదా అనేది సిట్ ఏర్పాటు-చేసి తేల్చాలి. అసలు అక్కడ చిన్నస్థాయిలో ఏమైనా భూకంపాలు వచ్చాయా లేదా అనేది తేల్చాలి. పేలుళ్ల కోణంలో ఎందుకు విచారణ జరగలేదు. పేలుళ్లపై ఇప్పటివరకు ఎవరి స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.

# నక్సల్స్ ముక్త్ భారత్ మా ధ్యేయం

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్‌లో 'నక్సల్స్ నరమేధం-మేధోమథనం' చర్చకు హాజరు





**కరీంనగర్, ఆగస్టు 16 :** పేదరికం ఉన్నంత కాలం నక్సలిజం ఉంటుందని, ఆపరేషన్ కగార్‌ను ఆపి నక్సలైట్లతో చర్చలు జరపాలని రేవంత్, కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నక్సలైట్లతో గతంలో చర్చలు జరిపిన కాంగ్రెస్ ఏం సాధించిందని ప్రశ్నించారు. నక్సలైట్ల సమస్య సామాజిక కోణంగా చూడాలని మాట్లాడుతున్న పౌర హక్కులు, మానవ హక్కుల సంఘం నేతలు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. నక్సలైట్ల చేతిలో వేలాది మంది అమాయక ప్రజలు చనిపోయినప్పుడు సామాజిక కోణం గుర్తుకురాలేదా? అని ప్రశ్నించారు. నక్సల్స్ దురాగతాలవల్ల దాదాపు 50 వేల మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 9 వేల మంది పోలీసులు నక్సల్స్ తూటాలకు బలయ్యారని వాపోయారు. ఆపరేషన్ కగార్‌ను ఆపే ప్రసక్తే లేదని, నక్సలైట్లను ఏరిపారేసే కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. 2026 మార్చి నాటికి మోదీ, అమిత్ షా నాయకత్వంలో 'నక్సల్ ముక్త్ భారత్' గా మార్చి తీరుతామని ఉద్ఘాటించారు. రాజకీయాల్లోకి రాకుండా ఏబీవీపీలో ఫుల్ టైమర్‌గా ఉంటూ సేవలందించాలని గతంలో భావించానని, విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న తనపై అనేక కేసులుండటంతోనే రాజకీయాల్లోకి వచ్చి పోరాటాలు చేయాల్సి వచ్చిందన్నారు. కరీంనగర్ లో శనివారం సాయంత్రం ఏబీవీపీ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు 'నక్సల్స్ నరమేధం-మేధోమథనం' చర్చలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'బ్యాలెట్ నమ్ముకుని అధికారంలోకి వచ్చినం.. బుల్లెట్‌ను నమ్ముకున్నోళ్లు అంతమైపోయారు' అని అన్నారు. ఈ సందర్భంగా నక్సల్స్ చేతిలో బలైన ఏబీవీపీ విద్యార్థులకు నివాళి అర్పించారు. ఏబీవీపీ ప్రాంత ప్రముఖ్ మాదాసి బాబూరావు, విభాగ్ ఇన్‌చార్జి అన్నల్ దాస్ మురళి, సంయుక్త కార్యదర్శి ముత్యాల రాకేశ్ తదితరులు హాజరయ్యారు.

# నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

## రేపు ప్రధాని మోడీతో భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తన పోస్టులో రాసుకొచ్చారు. ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు- పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ--11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు- ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.



# క్రమశిక్షణ కమిటీకి రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం

## మార్వాడీలను వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదు

## తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, ఆగస్ట్ 16:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం క్రమశిక్షణా కమిటీ చూసుకుంటుందని, ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలియజేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో త్వరలో స్పష్టత వస్తుందని, మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రాజెక్టుల గురించి టిడిపి ఆలోచించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నుంచి టిడిపి బయటికి రావాలని అన్నారు. అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. తమ వాట కోసం.. తాము కొట్లాడితే మీకు వ్యతిరేకం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఆంధ్రా నీటి పంపకాల్లో బిజెపి నష్టం కలిగిస్తోందని అద్దంకి దయాకర్ విమర్శించారు.

### మార్వాడీలు మనలో ఒకరు..

"మార్వాడీ గో బ్యాక్" అంశంపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మార్వాడీలు మన దేశానికి చెందినవారని, వారంతా మనలో ఒకరని, అలాంటి వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు.

# రేవంత్ తీరుతో నిర్మాణరంగం కుదేలు

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ విమర్శలు



**హైదరాబాద్, ఆగస్టు 16:** తెలంగాణలో నిర్మాణ రంగం కుదేలవటానికి ముఖ్య కారణం రేవంత్ రెడ్డి అని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. బ్రాండ్ హైదరాబాద్ క్రియేట్ చేసిందే కేసీఆర్, కేటీఆర్ అని తెలిపారు. నిర్మాణ రంగానికి ముఖ్యమంత్రి నమ్మకం కల్పించలేకపో యారని పేర్కొన్నారు. బాధ్యత లేని వ్యక్తి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటే ఎలా ఉంటుందో చూస్తున్నామని విమర్శించారు. ఈ మేరకు సీఎం రేవంత్ సర్కార్‌పై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండలో, క్రెడాయక్ కార్యక్రమంలో సీఎం రేవంత్ సొల్లు పురాణం చెప్పారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విషం ఎక్కువ.. విషయం తక్కువ.. అని ఎద్దేవా చేశారు. మధ్యతరగతి వాడినని చెప్పుకునే రేవంత్ రెడ్డి.. తన బూట్లు, బెల్ట్, టీషర్టులు ఎంత విలువనో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇతర వ్యాపారాల మీద ఉన్న యావ రేవంత్‌కు ఇంగ్లీష్ నేర్చుకోవటంలో లేదన్నారు. కుక్కతోక వంకర మాదిరి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పోలీసులను వాడుకుని రేవంత్.. బీఆర్ఎస్ నేతలను హింసిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి విజన్ లేదు.. విజ్ఞం లేదని శ్రవణ్ ఆరోపించారు. ఎంతసేపు కేసీఆర్‌ను తిట్టడం, చంద్రబాబును పొగడటం తప్ప ఆయనకు ఏదీ చేత కాదని విమర్శించారు. హైదరాబాద్ అనేది రెవెన్యూ ఇంజిన్ అని పేర్కొన్నారు. నిర్మాణ రంగం బాగుంటేనే అన్ని బాగుంటాయని సూచించారు. కేసీఆర్, కేటీ-ఆర్‌ల చొరవతో హైదరాబాద్ పెట్టు-బడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. హైదరాబాద్ ఇమేజ్ రేవంత్ పాలనలో డ్యామేజీ అయ్యిందని అసహనం వ్యక్తంచేశారు. జీహెచ్ఎంసీలో భవన నిర్మాణ అనుమతులు తగ్గిపోయాయని పేర్కొన్నారు. హెచ్ఎండీఏలో కార్యకలాపాలు పడకేశాయని తెలిపారు. రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీని అడ్డం పెట్టుకుని రేవంత్ బిల్డర్లను బెదిరిస్తున్నారని దాసోజు ధ్వజమెత్తారు.

# చందానగర్ ఖజానా దోపిడీని ఛేదించిన పోలీసులు

## నిందితులను అదుపులోకి తీసుకుని సొత్తు స్వాధీనం

**హైదరాబాద్, ఆగస్ట్ 16:** హైదరాబాద్ చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ప్రత్యేకబృందాలు నిఘా పెట్టి వారిని పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి నాటు తుపాకులు, బులెట్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియాకు వెల్లడించారు. నిందితులు ఖజానా జ్యువెలరీ వద్ద 20 రోజులు రెక్కీ నిర్వహించినట్లు తెలిపారు. దోపిడీకి మొత్తం ఏడుగురు వ్యక్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. బైకులపై వచ్చి దోపిడీ చేసి, మళ్లీ బైకులపైనే పరారయ్యారు. నకిలీ నంబర్ ప్లేట్లతో వచ్చి చోరీకి పాల్పడి.. ఆ తర్వాత వాటిని మార్చుకున్నారు. నగర శివారులో, భద్రతాసిబ్బంది ఎక్కువగా లేని దుకాణాన్ని ఎంచుకొని దోపిడీకి పాల్పడ్డారు. 10 కిలోల వెండి ఆభరణాలు, వస్తువులతో పరారయ్యారు. ఈ ముఠా గతంలో కోల్‌కతా, బిహార్, కర్ణాటకలో దోపిడీలకు పాల్పడినట్లు గుర్తించాం. రెండేళ్లుగా హైదరాబాద్‌లో ఉంటూ చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ ఉన్నారు. ఈ బిహార్ ముఠా హైదరాబాద్‌లో చేసిన తొలి చోరీ ఇది. ఇతర రాష్ట్రాలకూలీలను నియమించుకునేవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కూలీలకు ఏమైనా నేర చరిత్ర ఉందా అని ఆరా తీయాలి. లేబర్ సప్లయ్ ఏజెన్సీలు తమ వద్దకు వస్తున్న వారి వివరాలు మాకు ఇస్తే బాగుంటుందని వినీత్ తెలిపారు.

# లాపతా ఓట్

- ఓట్ల చౌర్యంపై మరోసారి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యంగ్యాస్త్రాలు
- ఎక్స్‌లో నిమిషం నిడివి వీడియో విడుదల
- నేటి నుంచి ఓట్ అధికార్ యాత్ర
- సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన



**న్యూఢిల్లీ/పాట్నా, ఆగస్ట్ 16:** ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు- హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడయా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉ ఒడనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితోపాటు ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు. బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు' అనే - టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు- చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు- కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామన్నారు. ఓట్ల చోరీ అనేది 'దూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

## సంపాదకీయం



# రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి-4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్దతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మాండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పాననన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు- ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలసి రావడం లేదు. ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్‌ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్క య్యిందని బిఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్‌ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

# రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఈసీ

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే ఛాన్స్

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 16:** రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్దం అవుతోంది. కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు- అధికార యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం గమనార్హం. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న మీడియా సమావేశం వెనుక అసలు కారణాన్ని వెల్లడించనప్పటికీ.. కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్లు చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది. లేనిపక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నడుమే కీలక సమావేశానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.




# విమానంలో సాంకేతిక లోపం

### వెంటనే ల్యాండ్ చేసిన పైలట్




**బెంగళూరు, ఆగస్ట్ 16:** విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం ఏర్పడిన షాకింగ్ ఘటన శనివారం కర్ణాటకలో వెలుగుచూసింది. బెల్గావి నుంచి ముంబై వెళ్తున్న ఓ విమానంలో ఇంజిన్‌లో సాంకేతిక లోపం ఏర్పడినట్లు పైలట్ గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన ఆయన విమానాన్ని తిరిగి విమానాశ్రయంలో సేఫ్‌గా ల్యాండ్ చేసి 48 మంది ప్రాణాలను కాపాడారు. శనివారం బెల్గావి నుంచి ముంబైకి ఒక విమానం వెళుతోంది. ఈ సమయంలో విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం ఉందని గుర్తించిన పైలట్ తిరిగి వెంటనే ఆయన సేఫ్‌గా విమానాన్ని విమానాశ్రయంలో ల్యాంగ్ చేశారు. విమానం ఉదయం 7.50 గంటలకు బయలుదేరి 8.50 గంటలకు ముంబై చేరుకోవాల్సి ఉంది. సాంకేతిక లోపం కారణంగా విమానాన్ని నిలిపివేశారు. దీంతో ప్రయాణీకుల కోసం సదురు విమానయాన సంస్థ ప్రత్యామ్నాయ విమానాన్ని ఏర్పాటు చేసింది. ఇంజిన్ వైఫల్యానికి గల కారణాన్ని ఎయిర్‌లైన్స్ పరిశీలిస్తోంది. ఇటీవలి కాలంలో తరుచుగా విమానాలలో సాంకేతిక సమస్యల కేసులు నమోదు కావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురి అవుతున్నారు.

# పాక్ వరద మృతులు 321కి చేరిక



**లాహోర్, ఆగస్ట్ 16:** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ల్లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా రెండు రోజుల్లోనే 321 మంది మరణించినట్లు- అధికారులు వెల్లడించారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది చనిపోయినట్లు- ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం పేర్కొంది. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం చోటు-చేసుకుంది. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు, పాఠశాలలు దెబ్బతిన్నాయి. పలు వంతెనలు కూడా కొట్టు-కుపోయాయి. అనేక రహదారులు జలదిగ్బంధమయ్యాయి. వరదల్లో అనేక మంది గల్లంతైనట్లు- అధికారులు వెల్లడించారు. వీరికోసం ముమ్మర గాలింపు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు దాదాపు 2వేల మందితో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. మరోవైపు పాక్‌లోని మరిన్ని ప్రాంతాలకు భారీ వర్ష ముప్పు ఉన్నట్లు- స్థానిక వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.




# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

### సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్

### సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్ట్ 16:** ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్ధాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు- చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా.. వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమే..! వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
17 ఆగస్టు 2025
కరీంనగర్







# కుక్‌రూ.. క్కూడూఊ!

## (కోడి 'కోసే' వేళాయెరా!)

శ్రావణ మాసం ఐపాయె!.. ● ఏందిరా? మాకీ గోస? ● మాక్కీ.. కిరికిరి

కర్రీ అంటారు.. కబాబ్ అంటారు.. 'లెగ్గు పీస్' అంటారు.. బాడీ పీస్' అంటారు.. బిర్యానీ అంటారు.. అటీటని నీళ్లూరిచ్చుకునే 'దినమొచ్చె'

రండి.. మీకింకేమ్ పని? 'మీకిష్టమొచ్చిన-డిష్' చేసుకు 'తిని సావండి'!

కోడిగాడి కైత్కాలపై ఈ 'ఐతారం'- 'నేటి సాక్షి-స్పెషల్ డిష్'






**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)**

వైద్యం నేను.. నైవేద్యం నేను.. నా నెత్తురు ధారలనే మీరు గ్లాసుల కొద్దీ తాగుతున్నారు.. బక్కోడికి నేనే.! కొవ్వెక్కి నోడికి నేనే.! నాకు ఆంటీ, పోరీ బేధం లేదు.. పడుచోడు..ముసలోడు అని దూరం జరుగుడు లేదు.! అందరికీ నేనే.. ఆత్మ బంధువును.! నా తోలు వొలిచి మీరు 'తొడలు' కొడుతున్నారు. నా కళ్లల్లో పొడిచి మీరు కాలర్ ఎగరేస్తున్నారు నా కాళ్లనే 'లెగ్ పీస్' లు అంటూ లొట్టలేసుకుంటున్నారు. హృదయం లేని మీరు నా గుండె కాయ కావాలంటున్నారు. పది మందితో కుడా మంచిగా ఉండలేని మీరు మందు లో నా 'లివర్' మంచింగ్ మంచిగా ఉంటుంది అంటున్నారు. కమ్మ గా ఉందంటూ మీ కడుపు నింపుకుని..నా కడుపు కొడుతున్నారు. ఆహా.! అనుకుంటూ నన్ను పొట్టన పెట్టుకుంటున్నారు. నా గొంతు కోసినా మిమ్మల్ని ముక్కల తో మురిపిస్తున్నాను. నేను కన్ను మూసినా కండల్ని కానుక గా ఇస్తున్నాను. నా ఊపిరి పోయినా మీ బగోనలోనో.. కుండలోనో.. బొంగులోనో.. తుక్కపెక్క ఉడుకుతాను.. కమ్మటి వాసనలతో.! నాకు బీద బిక్కి తేడా లేదు. బిర్యానీ నై అలరిస్తాను. కులం మతం ఏదీ లేదు. ప్రతి ఇంట్లో కూరనై పోతాను. నాకు ఆరు నెల్ల వయసైనా రాక ముందే నన్ను 'చికెన్-65' చేసుకొని అరిగోస పెడుతున్నారు. 'ఫ్రై' చేసుకొని కడుపువల్ల తింటున్నారు. నన్ను 'రకరకాల-డిష్'ల పేర్లతో 'కుతికెల' దాక మెక్కి బలిసి కొట్టుకునే బద్మాష్ గాళ్ళు ఈ మనుషులు.

**..వీళ్లసలు మనుషులు కాదు 'గినుషులు'.! ఈ ఫాల్తూ గాళ్లందరూ నా అభిమానులై ఉండి నా కోసం ఏ కోర్టు మెట్లూ ఎక్కలేదు.! అసలు కోర్టే లేదు.. మీ కోరిక తీర్చడానికి.! తల వొంచడమే నా కర్తవ్యమా.? నాకోసం ఇంత వరకు నా తరపున వాదించే ఒక్క 'లాయరూ పుట్టలేదు'.! మీ పాపం పండిన రోజు నా కన్నా ఘోరంగా చస్తారు. నన్ను చంపి చంకలు గుద్దుకున్న పాపం ఊరికే పోదు.! నా జాతి హంతుకులు మీరు.! మీ ప్లేటులో శవాలం మేము!**

### ఇంతకన్నా.. ఇంకేం చెప్తాం బాంచెన్!

చుట్టాలచ్చినా నేనే. ఇంటోళ్లకు నోరు సాయారం కావాలన్నా నేనే.! దోస్తుగాడితో మజా చేయాలన్నా నేనే.! పుట్టుకొచ్చినా.? చావొచ్చినా.? పిట్టకెట్టినా.? దినం బెట్టినా.? పెత్రమాసకెట్టుకున్నా.? పుట్టిన రోజొచ్చినా.? పుట్టెంటికెలొచ్చినా.? ఏం అకేషనొచ్చినా.? తినాలనుకున్న టైం నే 'అకేషన్'గా మార్చుకుని 'నన్ను ఖతంబట్టిత్తరు' గదరా.? నన్ను 'ముక్కలు-ముక్కలు'గా.. వక్కలు-వక్కలు'గా చేసి, వాటికీ పేర్లుపెట్టి తినడమే గాక.. చివరాఖరికి 'రుబ్బుకొని' కూడా వండి తినవడితిరి.! అసలూ నా జన్మ.. 'మీరు తినడానికే' పుట్టించినట్టు.. ఆ 'బెమ్మదేవుడి'కే తెలీదనుకుంటర భయ్.!

### నేను అప్పట్లా...

ఓన్లీ..'కూసేందుకే' పుట్టినోన్ని.. నన్ను జనాలు 'అలారం' లెక్క గౌరవించి పనులు చేసుకునెటోళ్లు.! ఆ తర్వాత కొద్ది దినాలకు నన్ను ఇంటికి ఇయ్యపులు.. సుట్టాలు అచ్చిన్నాడు.. 'కోడికూర' అండిపెట్టానికని ఆచారం గా మార్చారు. అటెన్క 'గ్రామ దేవత'లకు మొక్కుల పేరిట.. నల్లకోళ్లను 'దెయ్యంబట్టినకాడ' బలిచ్చుడు మొదలువెట్టింగ్రు. గాన్నుంచి షురువైంది 'మా సంపుడు పందెం'.! సంక్రాంతికి 'పందెం కోళ్లు' అని పిలిసి పోటీలు పెట్టి.. మమ్మల్ని ఓడిందని ఒకడు దినె.. గెలిసిందని ఇంకొకడు దినె.! ఇగ మా పెళ్లాలను 'ముండరాల్లను' జేసి.. నోరూరినప్పుడల్లా.. అండుకతింటిరి.! మా జాతి ఖతమైతున్నదని 'పారం కోళ్లను' మార్కెట్లకు దెచ్చి రూ.కోట్లు సంపాదియ్యవడితిరి.! కోళ్ల ఫారాలు పెట్టి.. గుడ్లు అమ్ముకోవడితిరి.. పెంటమ్ముకోవడితిరి.! పిల్లలను తయారు చేసి అమ్ముకోవడితిరి.! ఇగ మమ్ములను 'చికెన్ సెంటర్లు' వెట్టి కిలోల కొద్దీ అమ్ముతూ.. మా ఊసురువోసుకుంటూ.. అడ్డంగా బలిసిపోవడితిరి.! ఫంక్షన్ లపేరిట 'క్వింటాళ్ల' కొద్దీ మేయవడితిరి.! చికెన్ అంటే..'కోసుకోవడితిరి-మీ బతుకులు జెడ'.!

### 'ఆషాఢమాసం'ల అడ్డగోలుగా..

'కమ్రిచ్చుకుని' తిని.. ఒక్క 'శ్రావణ మాసం-నీస్ కౌస్' ముట్టకురాంటె 'గింజుకుని సత్తిరి'.! అమాస నుంచి అమాస దాకా తినద్దంటె.. పున్నందాకా ఆగుడే ఎక్వ అని.. పున్నమైనంకచ్చె 'ఐతారం' నాడు ఇంకేందిరా 'నన్ను ఖతంబట్టిచ్చి-పొతంబెడితివి'.. ఇగ దినిసావు.! నీ పొట్ట తినకురాని డాక్టర్ లు నెత్తీనోరు మొత్తుకున్నా.. నీ నాలుక ఆగిసావదాయె.! కోడికూర'నంగనె.. బిర్యానీ అనంగనె నీళ్లూరిచ్చుకోవడితివి.! ఐనా.? యాడికోయి-యాడికత్తవ్ గని.. ఈ 'ఐతారం'నాడు ఓ రొండు కిలోలు' కొనుక్కుని 'దగ్గరికి అండుకుని.. దూరం బోయి' తిని తగలడు.. మా 'సావేదో మేం సత్తం ఇగ.! 'నా-పెట్టమ్మ' కూతురు సెప్పింది కూడా.. 'కుక్'క్కురూకూఊఊ' అని కూయకూ.. కూస్తె లేస్తరు.. లేస్తే కోస్తరూ అని.. అది అన్నట్టే ఐంది.. 'కోసి కారంబెడితిరి' గదరా.!?






ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



చిన్ని కృష్ణులు, గోపికల సందడి మధ్య శనివారం రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. హరే రామ.. హరే కృష్ణ నామస్మరణతో చిమ్మది రాజన్న సిరిసిల్లతో పాటు వేములవాడ, చందుర్తి, రుద్రంగి, కొనరావుపేట, వీర్నపల్లి మండలాలు మార్మోగింది. జిల్లాలలోని ప్రధాన ఆలయాల్లోకి భక్తులు పోటెత్తారు. గోపికలు, బాలకృష్ణుడి వేషధారణలో చిన్నారులు అలరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ కృష్ణాష్టమి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు కేరింతలు కొట్టారు.

- కొక్కుల వంశీ (నేటి సాక్షి ప్రతినిధి - వేములవాడ)



# కృష్ణా ముకుందా మురారీ



**జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి..**

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు..
- ఉత్సాహంగా ఉట్లు కొట్టిన యువత..
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ..



ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఆసియా కప్‌లో గిల్‌కు నో ఛాన్స్?!



2025 ఆసియా కప్‌కు సమయం దగ్గరపడుతోంది. సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభమై, 28న ఫైనల్?తో ముగుస్తుంది. ఈ టోర్నీకి యూఏఈ వేదిక కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు సెలక్టర్లకు సైతం జట్టు ఎంపిక సవాల్‌గా మారనుంది. దీంతో జట్టు ఎలా ఉ ఒడనుంది. ఎవరెవరు చోటు దక్కించుకోనున్నారు అవేవి ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ఆసియా కప్?కు టీమ్‌ఇండియా జట్టును ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో చోటు దక్కకపోవచ్చని క్రీడా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఇటీవల ముగిసిన అండర్సన్‌- తెండుల్కర్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై గిల్ అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్‌లో అతడే టాప్ స్కోరర్. నాలుగు సెంచరీలు సహా 754 పరుగులు చేశాడు. అటు రోహిత్ రిటైర్మెంట్ తర్వాత కెప్టెన్ నియమితుడైన గిల్, సారథిగానూ ఆకట్టుకున్నాడు. అలా బ్యాటర్‌గా, కెప్టెన్‌గా రాణించినా గిల్‌కు ఆసి యాకప్‌లో మాత్రం ఆడే అవకాశం దక్కకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం టీమ్‌ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్. అతడి సారథ్యంలో గత కొన్ని సిరీస్‌ల్లో టీమ్‌ఇండియా రాణిస్తోంది. అందుకే టీ20 జట్టులో ప్రయోగాలు చేయడానికి బీసీసీఐ సెలెక్టర్లు మొగ్గు చూపడం లేదట. టీ20ల్లో అభిషేక్ శర్మ, సంజు శాంసన్ రాణిస్తున్నారు. ఈ జోడీ అద్భుత ఆరంభాలు అందిస్తుంది. అందుకే ఓపెనింగ్ జోడీని సెలెక్టర్లు మార్చే సాహసం చేయడం లేదని తెలుస్తోంది. మిడిలార్డర్ కూడా పటిష్ఠంగానే ఉంది. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రింకు సింగ్ ఉన్నారు. దీంతో మిడిలార్డర్‌లో కూడా పోటీ తీవ్రంగా ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్ పేరును ఆసియా కప్? జట్టుకు పరిశీలించకపోవచ్చు! గిల్‌తోపాటు యశస్వీ జైస్వాల్‌కు కూడా మొండి చెయ్యి ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అతడిని ప్రస్తుతం రెడ్ బాల్ క్రికెట్ మీద ఎక్కువ దృష్టి పెట్టమని సెలెక్టర్లు సూచించినట్లు ప్రచారం సాగుతోంది. అలాగే శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్‌కు కూడా ఈ ఆసియా కప్ జట్టులో స్థానం దక్కకపోవచ్చు. కానీ ఈ జట్టు కూర్పుపై క్లారిటీ రావాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే! ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్?లో సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్?తోనే భారత్ జర్నీ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌కు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికకానుంది. తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో హై వోల్టేజ్ మ్యాచ్ ఉంది. ఇక సెప్టెంబర్ 19న అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో ఒమన్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది టీమ్‌ఇండియా. 2026 టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్‌ను పొట్టి ఫార్మాట్‌లోనే నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. 2023లో వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీ ఈసారి టీ20 ఫార్మాట్లో అలరించనుంది. దీంతో స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇందులో ఆడే ఛాన్స్ లేదు.

## చెన్నై సూపర్ కింగ్స్‌పై అశ్విన్ ఆరోపణలు

స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన ఆరోపణలను 'అసత్యం' అని చెన్నై సూపర్ కింగ్స్ కొట్టిపారేసింది. IPL 2025లో డెవాల్డ్ బ్రెవిస్‌ను సంతకం చేయడానికి CSK ఫ్రాంచైజీ సీక్రెట్‌గా ఎక్కువ డబ్బులు ఇచ్చిందని అశ్విన్ సంచలన ఆరోపణలు చేశాడు. వాస్తవానికి, చెన్నై జట్టుకు గుర్జపనీత్ సింగ్ స్థానంలో ప్లేయర్ కావాలి, అతని స్థానంలో గత సీజన్‌లో డెవాల్డ్ బ్రెవిస్ ను సీఎస్కే తీసుకుంది. చాలా జట్లు ఈ యువ దక్షిణాఫ్రికా బ్యాటర్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవాలని కోరుకున్నాయి. కానీ చెన్నై సూపర్ కింగ్స్ ఎక్కువ డబ్బులు ఆఫర్ చేసి సఫారీ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకుందని అశ్విన్ ఆరోపించాడు. దీనిని సోషల్ మీడియాలో 'మోసపూరిత ఒప్పందం' అని కూడా పేర్కొన్నాడు. అశ్విన్ చేసిన ఆరోపణలను తప్పు అని చెన్నై సూపర్ కింగ్స్ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా తేల్చింది. %శ%లో పోస్ట్ చేస్తూ, %జూఖ% ఫ్రాంచైజీ ఇలా రాసుకొచ్చింది. "డెవాల్డ్ బ్రెవిస్ %ళూూ% ప్లేయర్ రెగ్యులేషన్స్ 2025-2027, క్లాజ్ 6.6 ప్రకారం రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా అగ్రిమెంట్ చేసుకున్నాడు. దాంతో బ్రెవిస్‌ను నిబంధనలను అనుసరించి సంతకం చేశారని ఫ్రాంచైజీ నిర్ధారించింది." 2025లో జట్టు డెవాల్డ్ బ్రెవిస్‌ను 2.2 కోట్ల రూపాయలకు తమ జట్టులో చేర్చుకుంది. గుర్జపనీత్ సింగ్‌ను వేలంలో కొనుగోలు చేసిన మొత్తం సైతం ఇదే. IPLలో రీప్లేస్‌మెంట్ నిబంధనల ప్రకారం, గాయపడిన ఆటగాడికి బదులుగా వేలంలో కొనుగోలు చేసిన దానికంటే ఎక్కువ మొత్తం ఏ ప్లేయర్‌కు ఇవ్వకూడదు. అదే సమయంలో, ఒక ఆటగాడిని సీజన్ మధ్యలో రీప్లేస్‌మెంట్‌గా తీసుకువచ్చినా, జట్టు మిగిలిన మ్యాచ్‌ల ప్రకారం ఆటగాడికి లభించే మె-త్తంలో కోత విధించనున్నారని తెలిసిందే. తన యూట్యూబ్ ఛానెల్‌లో రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ, IPL 2025 రెండవ భాగం చాలా బాగుంది. డెవాల్డ్ బ్రెవిస్ కోసం 2-



3 జట్లు ప్రయత్నించాయి. కానీ వారు ఎక్కువ డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. దాంతో రంగంలోకి దిగిన CSK బ్రెవిస్‌తో సంతకం చేసుకుంది. బ్రెవిస్ డిమాండ్ ఏమిటంటే, 'నేను ఇప్పుడు జట్టులో చేరి బాగా ఆడుతున్నాను, కాబట్టి నాకు మరింత డిమాండ్ పెరిగింది. అందువల్ల, నాకు డిమాండ్ తగ్గట్లుగా డబ్బు ఇవ్వాలి.' అని కోరాడు. యువ ఆటగాడితో బేరసారాలు చేసిన మాజీ ఛాంపియన్ సీఎస్కే డేవాల్డ్ బ్రెవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవడంలో విజయం సాధించింది. దాని ఫలితంగా %జూఖ% జట్టు బ్రెవిస్ రూపంలో ఒక బెస్ట్ ప్లేయర్‌ను పొందింది. కానీ రూల్స్ విరుద్ధంగా అతడికి రీప్లేస్‌మెంట్ అయిన ఆటగాడికి ఇచ్చే దాని కంటే సీఎస్కే ఎక్కువ చెల్లించి రూల్స్ బ్రేక్ చేసింది. బెస్ట్ ప్లేయర్‌ను సైతం దక్కించుకోవడంలో సఫలమైందని' అశ్విన్ పేర్కొన్నాడు. అయితే అశ్విన్ నిరాధార ఆరోపణలు చేశాడని సీఎస్కే మేనేజ్‌మెంట్ ఘాటుగా స్పందించింది.

## కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ

### మరోసారి అదరగొట్టిన డెవాల్డ్ బ్రెవిస్

సౌతాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రేవస్ క్రికెట్ ప్రపంచాన్ని ఒక ఊపు ఊపేస్తున్నాడు. ఈ 22 ఏళ్ల యువ ఆటగాడు ఇప్పుడు ఆస్ట్రేలియాపై మూడో టీ20 మ్యాచ్‌లో మరో విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించాడు. కేవలం 26 బంతుల్లోనే 53 పరుగులు చేసి, తనదైన స్టైల్లో ఆస్ట్రేలియా బౌలర్లను ఉతికి ఆరేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 6 భారీ సిక్సులు కొట్టడం విశేషం. జూనియర్ ఏబీ డివిలియర్స్ అని పిలుచుకునే బ్రేవస్, ఇదే సిరీస్‌లో ఇంతకుముందు ఓ సెంచరీ కూడా సాధించాడు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య మూడో, చివరి టీ20 మ్యాచ్ కైర్న్స్ మైదానంలో జరిగింది. ఈ సిరీస్ 1-1తో సమంగా ఉండటంతో, ఈ మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా మారింది. మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు కేవలం 49 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అలాంటి క్లిష్ట సమయంలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన బ్రేవస్ మొదట నెమ్మదిగా ఆడాడు. తన మొదటి 10 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత గేర్ మార్చి, తర్వాతి 16 బంతుల్లోనే 42 పరుగులు సాధించి తన తుఫాన్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. అతను కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి, ఆస్ట్రేలియాపై అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్‌గా తన రికార్డును తానే అధిగమించాడు. ఈ సిరీస్‌లో ఇంతకుముందు అతను 25 బంతుల్లోనే ఫస్ట్ హాఫ్ సెంచరీ సాధించాడు.

## శాంసన్‌ను ట్రేడింగ్‌లో తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్న కేకేఆర్

2026 ఐపీఎల్ ట్రేడింగ్ హీట్ ఇప్పట్నుంచే మొదలైనట్లు కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్ స్టార్ ప్లేయర్ సంజు శాంసన్ ఆ ఫ్రాంచైజీని విడిచిపెట్టేందుకు రెడీ అయ్యాడంటూ కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అతడిని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ట్రేడ్ చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ రేస్‌లోకి మరో ఫ్రాంచైజీ వచ్చింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు శాంసన్‌ను ట్రేడింగ్‌లో తీసుకునేందుకు ఆసక్తి కనబరు-స్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. 2024లో జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టిన శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ గతేడాది వదులుకుంది. దీంతో 2025 ఎడిషన్?లో ఆజింక్యా రహానే కెప్టెన్సీలో కోల్‌కతా బరిలోకి దిగింది. కానీ, ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అందుకే కేకేఆర్ ఫ్రాంచైజీ కెప్టెన్ కోసం చూస్తోంది. ఈ క్రమంలోనే శాంసన్‌ను తీసుకుంటే కెప్టెన్ సమస్య తీరిపోతుందని భావిస్తోంది. అందుకే రాజస్థాన్‌కు కోల్‌కతా భారీ ఆఫర్ కూడా ఇచ్చిందని సమాచారం. శాంసన్ ఒక్కడిని ఇస్తే, అతడికి బదులుగా తమ జట్టులో నుంచి ఇద్దరు ప్లేయర్లను ఇచ్చేందుకు కేకేఆర్ ఓకే చెప్పిందని తెలుస్తోంది. 2024 మెగావేలానికి ముందు రాజస్థాన్ శాంసన్‌ను రూ.18 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఇప్పుడు అతడిని ట్రేడింగ్‌లో



వదులుకోవాలనుకుంటే, అంత మొత్తానికి సరిపడేంత ఆటగాళ్లనే తీసుకోవాలి. ఈ నేపథ్యంలో శాంసన్‌ను ఇచ్చేసి, చెన్నై నుంచి రవీంద్ర జడేజా లేదా శివమ్ దూబెను తీసుకుంటామని అడిగిందట. కానీ సీఎస్కే మేనేజ్‌మెంట్ దానికి నో చెప్పిందట. ఇక ఇప్పుడు కేకేఆర్ ఆఫర్ మాత్రం రాజస్థాన్‌కు కలిసొచ్చేలా ఉంది. తమకు ఇద్దరు ఆటగాళ్లతోపాటు ఇంకా క్యాష్ కూడా వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే కోల్‌కతా రఘువంశీ, రమణ్‌దీప్ సింగ్‌ను వదులుకోవాలని అనుకుంటుందట. గత మెగావేలంలో రమణ్‌దీప్‌ను రూ.4 కోట్లకు, రఘువంశీని రూ.3 కోట్లుకు కొనుగోలు చేసింది. అంటే వీళ్ల విలువ రూ.7 కోట్లే. ఈ లెక్కన కేకేఆర్ ఆఫర్?కు రాజస్థాన్ ఓకే చెబితే, ఇద్దరు ప్లేయర్లతోపాటు రూ.11 కోట్ల క్యాష్ కూడా రిటర్న్ వస్తుంది. అలా శాంసన్‌ను తీసుకొని అతడికే కేకేఆర్ కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే జట్టులో వికెట్ కీపర్ కొరత కూడా ఉంది. కాబట్టి అది కూడా సంజుకు కలిసొచ్చే అంశమే. అలాగే ఆర్ఆర్‌కు ఫినిషర్ అవసరం ఉంది. అందుకే రమణ్‌దీప్ సింగ్ లేదా రఘువంశీని తీసుకొని బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉందనేది విశ్లేషకుల అంచనా. రమణ్‌దీప్ బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్ కూడా చేయడం ఎక్స్‌ట్రా క్వాలిఫికేషన్. అందుకే రాజస్థాన్ ఈ ట్రేడింగ్‌ను తెలివిగా వాడుకోవాలి ప్లాన్ చేస్తుందట! చెన్నై సూపర్ కింగ్స్ కూడా శాంసన్‌ను తీసుకోవాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టులో రవిచంద్రన్ అశ్విన్ కూడా తనను వదిలేయాలని సీఎస్కేకు రిక్వెస్ట్ చేశాడట. ఈ క్రమంలోనే అశ్విన్‌ను ఇచ్చి శాంసన్‌ను చెన్నై తీసుకునే అవకాశాలు ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా దీనిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే!

## పాండ్యా సన్‌రైజర్స్‌కు ఆడాల్సింది

### మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేయాల్సిందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. ఐపీఎల్ 2012కి ముందు హార్దిక్ పాండ్యా గురించి అప్పటి సన్‌రైజర్స్ హైదరాబాద్ మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పానని, కానీ అతను పట్టించుకోలేదన్నాడు. లక్ష్మణ్ తన మాట విని హార్దిక్ పాండ్యాకు అవకాశం ఇచ్చి ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోనే కొనసాగేవాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ కామెంట్రీ ప్యానెల్ నుంచి ఇర్ఫాన్ పఠాన్‌ను బీసీసీఐ తప్పించిన విషయం తెలిసిందే. స్టార్ క్రికెటర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడినట్లు వార్తలు వచ్చాయి. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను విమర్శించడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడిందని ప్రచారం జరిగింది. కానీ హార్దిక్ పాండ్యా ఫిర్యాదుతోనే తనను కామెంట్రీ ప్యానెల్ నుంచి తొలిగించారని ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో పఠాన్ స్పష్టం చేశాడు. తనకు హార్దిక్ పాండ్యాకు ఎలాంటి గొడవలు లేవని, కెరీర్ ప్రారంభంలో అతనికి చాలా అండగా నిలిచానని చెప్పాడు.'క్రికెట్ వ్యాఖ్యాతగా విమర్శించడం మా పని. బాగా ఆడితే కొనియాడటం.. ఆడకపోతే విమర్శించడం కామెంటేటర్లుగా మా బాధ్యత. హార్దిక్ పాండ్యాతో నాకు ఎలాంటి గొడవలు లేవు. నా తర్వాత బరోడా నుంచి వచ్చిన ఆటగాళ్లందరికి మేం అండగా నిలిచాం. దీపక్ హుడా, కృనాల్ పాండ్యా, హార్దిక్ పాండ్యాల్లో ఎవరూ కూడా ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్ మాకు సాయం చేయలేదని చెప్పలేదు. 2012లో హార్దిక్ పాండ్యా గురించి సన్‌రైజర్స్ మెంటార్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పాను. కానీ ఆయన నా మాట పట్టించుకోలేదు. దాంతో 2012లో హార్దిక్ పాండ్యా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. నేను చెప్పిన మాట లక్ష్మణ్ విని ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడేవాడు. హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పుడు అతనికి నేను అండగా నిలిచాను. ముంబై అభిమానుల నుంచి వచ్చిన విమర్శలను తిప్పికొట్టాను. ఇక ఆటగాళ్లను కామెంటేటర్లు విమర్శించడం పెద్ద తప్పే కాదు. ప్రతీ ఆటగాడు విమర్శలు ఎదుర్కొనేవాళ్లే. సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్‌లు కూడా విమర్శలను ఎదుర్కొన్నవారే. కానీ కెప్టెన్సీ విషయంలో హార్దిక్ పాండ్యాపై విమర్శలు సరైనవి కావు.'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.

## శర్మకు మరో ఐదేళ్ల పాటు ఆడే సత్తా ఉంది

### యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్



టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మపై మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మకు మరో ఐదేళ్ల పాటు ఆడే సత్తా ఉందని చెప్పాడు. అతను ఫిట్‌నెస్ మెరుగుపర్చుకుంటే 45 ఏళ్ల వరకు ఆడగలడని తెలిపాడు. అతని ఫిట్‌నెస్‌పై విమర్శలు చేయడం ఆపేయాలని విమర్శకులకు సూచించాడు. మరో ఐదేళ్ల పాటు రోహిత్ జట్టులో కొనసాగేలా బీసీసీఐ చర్యలు తీసుకోవాలన్నాడు. నలుగురు సహాయకులను పెట్టి రోహిత్ శర్మను ప్రతీ రోజు ఉదయం 10 కిలోమీటర్లు పరుగెత్తించాలని చెప్పాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్లో రోహిత్ శర్మ ఆడిన ఇన్నింగ్సే అతని సామర్థ్యాన్ని తెలియజేస్తుందని యోగ్‌రాజ్ సింగ్ స్పష్టం చేశాడు. టీ20, టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ప్రస్తుతం 38 ఏళ్ల వయసులో ఉన్న రోహిత్ శర్మ.. వన్డే ప్రపంచకప్ 2027 వరకు కొనసాగడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీలతో బీసీసీఐ చర్చించనున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఆస్ట్రేలియా పర్యటన అనంతరం ఈ ఇద్దరూ వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతారనే చర్చ కూడా జరిగింది. కుర్రాళ్లు రాణిస్తున్నప్పుడు రోహిత్, కోహ్లీల అవసరం భారత జట్టుకు లేదని కొందరు మాజీ క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రోహిత్ శర్మ గురించి మాట్లాడిన యోగ్‌రాజ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'రోహిత్ శర్మ గురించి చాలా మంది అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారు. అతను మరో ఐదేళ్ల పాటు ఆడగలడు. అతను బ్యాటింగ్ చేసే తీరు ఎలా ఉ ంటుందంటే.. రోహిత్ ఆట ఒకవైపు అయితే.. మిగిలిన జట్టు అంతా మరోవైపు. అతన్ని ఇన్నింగ్స్ ఓవైపు.. మిగిలిన ప్రపంచం మరోవైపు అన్నట్లు అతని ఆట ఉంటుంది. ఈ దేశానికి రోహిత్ అవసరం మరో ఐదేళ్లు ఉంది. అతనికి నలుగురు కోచ్‌లను పెట్టి ప్రతీ ఉ దయం 10 కిలోమీటర్లు పరుగెత్తించండి. అతను కావాలనుకుంటే 45 ఏళ్ల వరకు ఆడగలిగే సామర్థ్యం ఉంది. ఏ ఆటగాడైనా ఫిట్‌గా.. ఫామ్‌లో ఉండాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలి. ఎంత ఎక్కువ ఆడితే అంత ఫిట్‌గా తయారవుతారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో రోహిత్ శర్మ ఆడిన ఇన్నింగ్సే అతని సామర్థ్యం ఏంటో తెలియజేస్తోంది. ఒంటి చేత్తో జట్టును గెలిపించాడు. అలాంటి ఆటగాడి గురించి మాట్లాడే స్థాయి మీకు(విమర్శకులు) ఉందా? అతనిపై విమర్శలు చేసేందుకు సిగ్గుండాలి?'అని యోగ్ రాజ్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# త్వరలో ఆఫ్రికాకు రాజమౌళి






## అక్కడే కీలక సన్నివేశాల చిత్రీకరణ

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాపై ఆసక్తికరమైన అప్‌డేట్స్ వచ్చాయి. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి స్వయంగా ఈ సినిమా గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. కేవలం కొన్ని ప్రెస్ మీట్‌లు లేదా అప్‌డేట్స్ ద్వారా సినిమా కథాంశాన్ని పూర్తిగా వివరించలేమని రాజమౌళి స్పష్టం చేశారు. సినిమా గురించి అప్పటికప్పుడు ఏది అప్‌డేట్ ఇవ్వాలో అదే ఇస్తామని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన అల్లర్ల కారణంగా అక్కడ ప్లాన్ చేసిన షూటింగ్ వాయిదా పడింది. సెప్టెంబర్ రెండో వారంలో సౌత్ ఆఫ్రికాలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ ఆలస్యం కావడంతో, ఈ మధ్య హైదరాబాద్‌లోనే హీరోయిన్‌తో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్స్ నిలిచిపోయిన నేపథ్యంలో సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ కోసం బిజీగా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో మునిగి పోయారు రాజమౌళి. ఈ క్రమంలో బాడీ ట్రాన్స్ఫర్మేషన్ మీద మహేష్ ఫోకస్ పెట్టాడు. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, రాజమౌళి స్థాయికి తగ్గట్టుగా భారీ బడ్జెట్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కుతుందని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబుతో పాటు- పృథ్వీ రాజ్ సుకుమారన్ తో పాటు- ప్రియాంక చోప్రా కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# పూజా హెగ్డేను వెంటాడుతున్న బ్యాడ్‌లక్

ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి.అల వైకుంఠపురములో' తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉ ంటుందో చూడాలి.



# త్వరలోనే నాగ్ కొత్త సినిమా ప్రకటన



చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరికొత్త రికార్డులు సృష్టిస్తుంటే.. కింగ్ నాగార్జున మాత్రం గట్టి కంబ్యాక్ కోసం కష్టపడుతున్నారు. 2022లో వచ్చిన బంగార్రాజు తర్వాత నాగ్ పెద్దగా హిట్ చూడలేదు. బ్రహ్మాస్త్ర హిట్ అయినప్పటికీ అది రణబీర్, అమితాబ్ బచ్చన్ ఖాతాలోకి చేరిపోయింది. ఆ తర్వాత వచ్చిన ది గోస్ట్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టగా.. నా సామి రంగా పర్లేదనిపరచింది. కింగ్ హీరోగా కాస్త బ్రేక్ ఇచ్చి.. సపోర్టింగ్ అండ్ స్పెషల్ రోల్స్‌కు షిఫ్టయ్యారు. నాగార్జున ఇటీ-వలే ధనుష్ 'కుబేర'తో ప్రేక్షకుల్ని అలరించారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు. ఈ సినిమాలో నాగ్ విలన్‌గా నటించారు. అయితే కింగ్ కొత్త సినిమా విషయంలో మాత్రం క్లారిటీ- రావడం లేదు. కానీ ఇప్పటికే నాగ్ కొత్త సినిమాపై గట్టిగా కసరత్తులు చేస్తున్నారు. ఈసారి ఆయన తమిళ దర్శకుడితో మైల్‌స్టోన్ మూవీ చేయబోతున్నట్టు-గా తెలుస్తోంది. 'రా.కార్తీక్' దర్శకత్వంలో నాగార్జున సినిమా చేయబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను 'కింగ్ 100' వర్కింగ్ -టైటిల్‌తో మొదలు పెట్టబోతున్నారు. తాజా అప్డేట్ ప్రకారం.. ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 29న ప్రకటించనున్నట్లు సమాచారం. దీనికోసం ఇప్పటికే ఓ లుక్‌ను కూడా సిద్ధం చేసినట్లు- తెలుస్తోంది. అన్నపూర్ణ స్టూడియోను ప్రారంభించి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను నాగ్ తమ సంస్థలోనే స్వయంగా నిర్మించనున్నారట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటు-న్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలుకానుందని సమాచారం.

# "ఓజీ" అమ్మాయి.. సో కూల్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న "ఓజీ" సినిమా చుట్టూ రోజురోజుకు క్రేజ్ మరింత పెరుగుతోంది. సుజీత్ దర్శకత్వంలో, డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే భారీ అంచనాలను సొంతం చేసుకుంది. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ సినిమా పవన్ కెరీర్‌లోనే ఒక రికార్డ్ గా నిలుస్తుందన్న అంచనాలు ఉన్నాయి. పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపిస్తుండటమే కాకుండా, ఈ సినిమాలో స్టార్ క్యాస్టింగ్ కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇమ్రాన్ హష్మీ విలన్‌గా, అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి కీలకపాత్రల్లో కనిపించనున్నారు. ఇక సంగీతం తమన్ అందిస్తుండటంతో ఇప్పటికే విడుదలైన "ఫైర్ స్టార్మ్" పాట సోషల్ మీడియాలో వైరల్ అయింది. లేటెస్ట్ గా విడుదలైన "ఓజీ" పోస్టర్స్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం రిలీజ్ చేసింది. ఈ సినిమాలో ఆమె 'కన్మణి' పాత్రలో కనిపించనుంది. పోస్టర్స్‌లో ఒకవైపు ఆమె సాంప్రదాయ లుక్‌లో గృహిణి లా మెస్మరైజ్ చేస్తుంటే, మరో పోస్టర్‌లో ప్రశాంతతతో కూడిన క్లాస్ వైబ్ ఇచ్చింది. ఈ లుక్ చూసిన నెటిజన్లు సో కూల్, పర్ఫెక్ట్ మ్యాచ్ ఫర్ పవన్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ ఫస్ట్ లుక్‌తో పాటు ప్రియాంక పాత్రకు సంబంధించిన క్యారెక్టర్ హింట్ కూడా ఇచ్చినట్టే. గ్యాంగ్‌స్టర్ డ్రామాలో ఇంత కూల్ లేయర్ ఇవ్వడం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారనుంది. పవన్ కళ్యాణ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు ప్రియాంక అరుల్ మోహన్ క్యూట్ గా నిలుస్తుందనే అంచనాలు ఉన్నాయి. తాజాగా వచ్చిన ఈ పోస్టర్లతో పాటు, సినిమా ప్రమోషన్స్ మరింత వేగం పుంజుకున్నాయి. ఓజీ రెండో పాట త్వరలోనే విడుదల కానుందని, ప్రోమో సిద్ధంగా ఉందని సమాచారం. ఫస్ట్ సాంగ్‌కు లభించిన స్పందన దృష్ట్యా, రెండో పాట కోసం కూడా ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇక టెక్నికల్ వైపు చూసుకుంటే సినిమాటోగ్రాఫర్లు రవికే చంద్రన్, మనోజ్ పరమహంస వర్క్ ఇప్పటికే ప్రశంసలు అందుకుంటోంది. ఎడిటర్ నవీన్ నూలి కట్ చేస్తున్న ఈ సినిమా గ్యాంగ్‌స్టర్ యాక్షన్‌తో పాటు ఎమోషన్స్ మిక్స్ అవుతుందని ట్రేడ్ అంచనా. సెప్టెంబర్ 25న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కానున్న ఈ సినిమా టాలీవుడ్ మాత్రమే కాదు, ఇండియన్ సినీ ఇండస్ట్రీలో అతిపెద్ద ఈవెంట్‌గా నిలవబోతోంది.

# చిరంజీవి బర్త్‌డేకు విశ్వంభర టీజర్ విడుదల?

## ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో విశ్వంభర భారీ బడ్జెట్ తో వస్తోంది. వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను సోషియో ఫాంటసీ థ్రిల్లర్ గా తీసుకొస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి భారీ అప్డేట్ రాబోతోంది. మూవీ టీజర్ ను ఇప్పటికే కట్ చేసినట్టు- తెలుస్తోంది. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ కూడా కంప్లీట్ అయిపోయిందంట. గతంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ పై కొన్ని విమర్శలు వచ్చాయి. వీఎఫ్ ఎక్స్ వీక్ గా ఉందనే ప్రచారం జరిగింది. అందుకే ఈసారి ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చూస్తున్నారంట.

వశిష్ట అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే మెగా ఫ్యాన్స్ మెచ్చే విధంగా టీజర్‌ను కట్ చేయించినట్టు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్లుగా చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి పాత కాలం నాటికి వెళ్లే సీన్స్ కూడా ఉంటయాంటున్నారు. వింటేజ్ చిరు లుక్ గురించి ఇప్పటికే చర్చ జరుగుతోంది. కాబట్టి చిరంజీవి లుక్ ఈ సినిమాలో మరింత ఇం-టె-స్ట్ ను పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ టీజర్ తో మెగా ఫ్యాన్స్ ను సంతృప్తి పరిచేసి మూవీపై భారీగా అంచనాలు పెంచాలని చూస్తున్నారు. సెప్టెంబర్ లోనే మూవీ రిలీజ్ అవుతుందనే టాక్ మొన్నటి వరకు నడిచింది. కానీ ఇప్పుడు అక్టోబర్ కు షిఫ్ట్ అయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.




Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# రంగ రంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

- చిగురువాడ కొత్తూరులో రంగ రంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..
- వైభవోపేతంగా స్వామివారి కళ్యాణం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల ) :**తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో వెలసి ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవాలయంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త వార్తాల శివాయాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బంధు మిత్రులతో కలిసి కృష్ణాష్టమి అంగరంగవైభవంగా వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా మేళా తాళాలు, మంగళ వాయిద్యాలు ,వేద మాత్రల నడుమ , అర్చకులు ఉదయం స్వామి అమ్మవార్లను మేల్కొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అభిషేకం , ప్రత్యేక పూజల్లో మహిళలు పాల్గొన్న కుంకుమార్చర్చన కార్యక్రమం నిర్వహించారు, ప్రధాన అర్చకులు వంశీ స్వామి శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం జరిగింది అనంతరం సాయంత్రం గ్రామంలోని యువత అత్యుత్సాహంగా పోటాపోటిగా ఉట్లోత్సవం పాల్గొన్నారు రాత్రి స్వామివారు గ్రామ పురువీదుల్లో ఊరేగింపు గా భక్తులకు దర్శన మిచ్చారు ఆలయం కార్యనిర్వాకులు గ్రామస్థులకు, భక్తులకు దర్శన భాగ్యం కల్పించి ,తీర్థ ప్రసాదాలు ,అన్న ప్రసాద వితరణ చేశారు. సందర్భంగా శివా యాదవ్ మాట్లాడుతూ మా కుల దైవం శ్రీకృష్ణ స్వామి వారికి ,పార్టీలకు కులాలకు అతీతంగా గత ఐదు సంవత్సరాలుగా ప్రతీ సంవత్సరం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరపడం ఆనవాయితీ.గ్రామంలోని ప్రతీ ఒక్కరు సహకారం తో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామని,స్వామి అనుగ్రహంతో అందరం సంతోషంగా జీవిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏపిటిసి వార్తాల శ్రీనివాసాలు యాదవ్, వెంకటరామయ్య, మురళీ, భాస్కర్,వి.బాలా యాదవ్, బాబి, నాని, నరేంద్ర, నాగరాజ యాదవ్, మునస్వామి, కె.బాలయాదవ్, మల్లీశ్వర్ రెడ్డి, రుద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాబు గారు బ్రాండ్ కోసం జిల్లాల మార్పులు చేస్తున్నారా..?

- బాబు గారు దయవుంచి రాయచోటి జిల్లా కేంద్రంగా ఉంచండి
- రాయచోటి జిల్లా కేంద్రం చేసిన కష్టం నీటి పాలు కాబోతుందా..?
- అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు సిబ్యాల విజయభాస్కర్



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** బాబు గారు కొత్త జిల్లాలలో రాయచోటి పేరు లేకపోవడం బాధాకరం ఎంతోమంది ఎన్నో రోజులు నిరాహార దీక్షలు ఎన్నో ఉద్యమాలు ఎంతో కష్టపడి జిల్లాను తీసుకువస్తే.. అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు చంద్రబాబు నాయుడు గారు జిల్లాల పున్నకరణ పేరుతో రాయచోటిని తొలగించాలని చూస్తున్నారు ఇది రాయచోటి నియోజకవర్గం ప్రజలు జీర్ణించుకోలేని విషయం బాధాకరం కూడా చంద్రబాబు నాయుడు గారు రాయచోటిలో మీరు సభ పెట్టినప్పుడు తను రాయచోటిని జిల్లా కేంద్రంగానే ఉంచుతాను అని ఆరోజు మాటిచ్చాడు ఈరోజు మాట తప్పుతాడేమోనని భయంగా ఉన్నది రాయచోటి నియోజవర్గంలో ప్రజల అందరికీ. ప్రజెంట్ ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యే రవాణా శాఖ మంత్రిగా కొనసాగుతున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు చొరవ తీసుకొని ఈ ప్రాంత బిడ్డగా ఈ నియోజకవర్గ వాసిగా తన వానిని చంద్రబాబు నాయుడు గారికి వినిపించి రాయచోటిని జిల్లా కేంద్రంగానే కొనసాగేలా పోరాడాలని కోరుకుంటున్నాము. అలాగే చూడాల్సిన బాధ్యత మంత్రి గారి పైన ఉన్నది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిపైన తనమీద ఉన్న ఎంతో నమ్మకంతో ఆయనను రాయచోటి నియోజకవర్గ వాసులు ఎమ్మెల్యేగా గెలిపించారు ఆ రుణం తీసుకోవాల్సిన అవసరం ఇప్పుడు వచ్చినది కాబట్టి తన మాటను రాయచోటి నియోజకవర్గం మాటగా చంద్రబాబు నాయుడు గారికి అలాగే అసెంబ్లీలో వినిపించి రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లాలనే కొనసాగేలా చూడాలని కోరుకుంటున్నారు అని.రాయచోటి జిల్లా కేంద్రంగా చేయడానికి ఆరోజు పార్టీలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా ఎంతోమంది నిరాహార దీక్షలు చేసి అదే విధంగా జిల్లా సాధన కమిటీ సభ్యులు పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా అందరూ కష్టపడి పని చేసి రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా సాధించారు. కానీ ఈరోజు రాయచోటి జిల్లా కేంద్రంగా ఉంటుందో పోతుందో అని అయోమయంలో రాయచోటి ప్రజలు ఉన్నారు.. నాడు వారు ఆనాడు పడ్డ కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని మంత్రిగారు చొరవచూపి జిల్లా కేంద్రంగా రాయచోటి నియోజకవర్గాన్ని కొనసాగేలా మంత్రిగారు పోరాడాలని కోరుకుంటున్నాము. చంద్రబాబు నాయుడు గారు జగన్మోహన్ రెడ్డి గారి శ్రీకాంత్ రెడ్డి గారి పైన కోపంతో తను చేసిన జిల్లా కేంద్రాలను మార్చేసి తన పేరును తొలగించి బాబు గారి పేరు వస్తాదని కొత్త జిల్లాలు ప్రకటించి ఈ జిల్లాలు అన్ని నేనే చేశాను అని భవిష్యత్తులో చెప్పుకోవడానికి. దురుద్దేశంతోనే. ప్రజెంట్ ఉన్న రాయచోటి నియోజకవర్గ జిల్లా కేంద్రాన్ని తొలగించాలని చూస్తున్నారు కానీ ఇలా చేయడం వల్ల రాయచోటి చుట్టుపక్కల ఉన్న 20 మండలాలకు ఇబ్బంది కరం రాయచోటి ఎంత విస్తరించిన నీటి వసతి. డీకేటి భూముల వసతి. మెండుగా ఉన్నది. కాబట్టి రాయచోటినే జిల్లా కేంద్రంగా కొనసాగించాలి అని రెడ్డి గారిని కోరుకుంటున్నాము. అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు విజయభాస్కర్. కోరారు.

# మోసపోయిన బాధితులని స్వదేశానికి రప్పించండి

- ఆన్లైన్లో ఉద్యోగాలపై మోసపోయిన బాధితులని స్వదేశానికి రప్పించండి!
- సిఐటియు డిమాండ్!!

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** అన్నమయ్య జిల్లా ఆన్లైన్ మోసపూరిత ఉద్యోగాల బారిన పడి మైన్మార్ లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెల్లపుచ్చుతున్న యువకులనుహోకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలని సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.మైన్మార్ లో చిక్కుకున్న యువకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి స్వదేశానికి తీసుకురావాలని యువకుల తల్లిదండ్రులు మూడు నెలల నుంచి కేంద్ర,రాష్ట్ర ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్లి మొరపెట్టుకుంటున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపడం లేదని విమర్శించారు. ఆన్లైన్లో, థాయిలాండ్ లో, ఉద్యోగాలు ఉన్నాయని, ఏజెంటు ద్వారా, ఏప్రిల్ 13న ఒక్కొక్కరు 50,000 కట్టి, జీతం 80000 ఉంటుందని,రాజంపేటలో ముగ్గురు యువకులు, ఇతర జిల్లాలో, దేశవ్యాప్తంగా, 200 మంది పైగా మోసపోయారన్నారు. అక్కడ వారుచిత్రహింసలు పెడుతున్నారని, ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై, తల్లిదండ్రులు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్య,ఐటీ శాఖ మంత్రి, నారా లోకేష్, విదేశాంగ మంత్రులను విజయవాడ,ఢిల్లీకి వెళ్లి కలిసిన వారు ఆ పనిలోనే ఉన్నాము తీసుకువస్తామని,అక్కడ ప్రభుత్వ పాలన లేదని చెప్తున్నారని వాపోతున్నారు. మైన్మార్ లో యువకులను అమ్ముతున్నారని మమ్మల్ని వారు చంపేస్తారేమోనని యువకులు భయాందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైన్మార్ లో యువకులు పడుతున్న బాధలు వర్ణణతీతమని ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా మాధ్యమాలలో ప్రత్యక్ష ప్రసారల,వార్తలు ప్రసారం చేసి,ప్రచురించబడిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువకులను తీసుకొచ్చేందుకు చొరవ చూపడం లేదన్నారు .యువకుల ప్రాణాలకు హాని ఉన్నదని మూడు నెలల నుంచి తీవ్ర ఆవేదనతో కాళ్లకు చెప్పులు అరిగిపోయేలా తిరిగి తిరిగి మొరపెట్టుకుంటున్న ఎందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువకులను తీసుకొచ్చేందుకు ఎంబసీ అధికారులను, రిస్కీ టీంను పంప మని ఒత్తిడి చేయడంలేదని, వాళ్లకు ప్రాణాపాయస్థితి కలిగిన తరువాత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రిస్కీ టీంను పంపిన ప్రయోజనం ఏముంటుందనిహోప్రశ్నించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైట్ పాస్పోర్ట్ ఇచ్చి మైన్మార్ పోయేందుకు అనుమతి ఇస్తున్నట్లు, ఒక ధ్రువ పత్రం ఇచ్చే ఎర్పాట్లు కల్పిస్తే మైన్మార్ కు యువకుల తల్లితండ్రులే వెళ్లి పిల్లలను తీసుకొచ్చుకుంటామని కోరుతున్నారు .ఇవ్వలేని పరిస్థితులలోహోకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మైన్మార్ లో ఉద్యోగం కోసం వెళ్లి చిక్కుకుని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లబుచ్చుతున్న యువకులను రిస్కీ టీం పంపి స్వదేశానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు



# యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి

**నేటిసాక్షి నారాయణపేట, ఆగస్టు 16 :** యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డ్రగ్స్, మద్యం నుండి యువతను కాపాడుకుందాం..నవభారతాన్ని నిర్మించుకుందాం అనే పోస్టర్ ను ఫౌండేషన్ సభ్యులతో కలిసి నారాయణపేటలో రాజ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చదువులు పూర్తయిన తర్వాత యువత భవిష్యత్తుపై దృష్టి సారించాలని అన్నారు. ఇట్టి పరిస్థితుల్లో కూడా డ్రగ్స్, మత్తు పదార్థాల వైపు వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాఘువేందర్ గౌడ్, సల్ల వెంకటేష్, వై.సంతోష్, శివరాజ్, నర్సింహనాయుడు, అశోక్, ఎం.సంతోష్, నందుకుమార్, నర్సింహ, శ్రీనివాస్, జేకే.అనిల్, నాగురావు, చామకూర నగేష్, రాజప్ప గౌడ్, హరికృష్ణ ప్రభూజీ, రాజు, రాంకోటి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** కోరుట్లపట్టణంలోనీ సీ ప్రభాకర్ భవనంలో విస్తృత స్థాయి జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలోరెండవ సారి ఏకగ్రీవంగా జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ ను ఎన్నుకోవడం జరిగింది జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం కీచులాటపల్లి గ్రామానికి చెందిన భూమేశ్వర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎ ఐ ఎస్ ఎస్ ఉద్యమంలో పనిచేసి రెండు సార్లు ఎఐఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేసినారు అలాగే విద్యార్థి సంఘం నుండి ఎ ఐ వై ఎస్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడి గా 2 సార్లు పనిచేసినారు జిల్లా లో తనదైన ముద్ర వేసుకుని ఉద్యమాల లో పనిచేసినారు ఉమ్మడి జిల్లాలో విద్యార్థి సంఘం లో పనిచేసి విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేయడం జరిగింది యువజన సంఘం లో యువకుల హక్కుల కోసం ఉద్యమించడం, అలాగే ఎఐటియుసి జిల్లా నాయకునిగా కార్మికుల పక్షాన ఆనేక ఉద్యమాలు నిర్వహించడం, కార్మికులకు అండగా నిలిచి వారికి మనో ధైర్యాన్ని కల్పించడం జరిగింది దానితోపాటే నూతన జిల్లాలు ఏర్పాటు చేయడం మూలంగా నా సొంత జిల్లా అయిన జగిత్యాల జిల్లాకు రావడం, జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తు పార్టీలో జిల్లా సహాయ కార్యదర్శి గా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, జ జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బడుగు బలహీన వర్గాల ప్రజలు కోసం ఉద్యమిస్తామని నా పైనా నమ్మిక వుంచి రెండవ వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టి నాయకులకు,నా ఎన్నిక కోసం కృచిచేసిన పార్టీ అగ్రనాయకత్వం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కలవేని శంకర్ కి పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు

# ముందస్తుగా ఆసుపత్రికి తరలింపు



**నెట్ సాక్షి,వేమనపల్లి :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణహిత పరిసర గ్రామాలకు బ్యాక్ వాటర్ వల్ల రహదారులు ముప్పునకు గురి అయ్యే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తల చర్యల్లో భాగంగా ముగ్గురు గర్భిణులు అయిన సుంపుటం గ్రామానికి చెందిన కుబిడే రోజా,జాజులపేటకు చెందిన ముడిమడుగుల శకుంతల,కల్లంపల్లి చెందిన కుడిమేత భారతి లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 108 వాహనం ద్వారా చెన్నూరులోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించినట్లు డా.రాజేష్ తెలిపారు.సూపర్వైజర్ రాం శెట్టి బాపు ఏఎన్ఎంలు మంజుల రాజ్యలక్ష్మి 108ఈఎంటి జనార్దన్ పైలెట్ సంపత్ ఆశ కార్యకర్తలు శారద సరిత లు ఉన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 16 :** మహబూబ్ నగర్ జిల్లాలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాలలో శ్రీకృష్ణుడి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండలం గోపన్ పల్లి లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుడి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులను శ్రీకృష్ణుడి వేషాధారణలో ముస్తాబు చేశారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నేటి సాక్షి,వేమనపల్లి :** మండల కేంద్రంలో శనివారం భారీ వర్షం కురిసింది.దీంతో పొలాలు చెరువులను తలపించాయి.నీల్వాయి ప్రాజెక్టు మత్తడి దూకి ప్రవహించింది.కల్లంపల్లి గ్రామ పంచాయతీని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఎంపీడీవో కుమార స్వామి తహసీల్దారు సంధ్యారాణి సందర్శించారు.అనంతరం వేమనపల్లి పుష్కర ఘాట్ ను సందర్శించారు.రానున్న 24గంటలలో భారీ నుండి అతి భారీ వర్షం సూచన ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని,ముఖ్యంగా వాగులు నదులు దాటకూడదని వివరించారు.నీల్వాయి నుండి మామడ గ్రామానికి వరద ప్రవాహంతో తాత్కాలికంగా పోసిన మట్టి కొట్టుకపోవడంతో పోలీస్ సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది అందుబాటులో ఉండి ఉదయం నుండి రాకపోకలు నిలిపారు.అలాగే ప్రాణహిత నదిని చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్ సందర్శించారు.అక్కడ ఉన్న రైతులకు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# చత్రపతి శివాజీ యువజన సంఘం అధ్యక్షునిగా దుర్గాప్రసాద్

**దెబ్బడగూడ గ్రామంలో ద్వారంగుల దుర్గాప్రసాద్ ఏకగ్రీవం**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 16:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో.. శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘం అధ్యక్షునిగా ద్వారంగుల దుర్గాప్రసాద్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షుడిగా.. ద్వారంగుల రామకృష్ణ, కోశాధికారిగా వరికుప్పల శ్రీకాంత్, నియ మితులయ్యారు ఈ మే-రకు ప్రతిపాదించగా మాజీ అధ్యక్షుడు ద్వారంగుల రామకృష్ణ, తో పాటు.. గ్రామ సభ్యుల మద్దతు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో కుల పెద్దలు చత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# పూర్తిగా నిలిచిపోయిన రాకపోకలు



**నేటి సాక్షి, కోటపల్లి:** అధిక వర్షాల కారణంగా కోటపల్లి మండలంలోని నక్కలపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్నటువంటి వాగులు, ఒర్రెలు ఉప్పొంగి ప్రవహిస్తున్నందున ఈ మార్గంలో ప్రస్తుతం రాకపోకలు సాగించాలనే ప్రయాణికులు వారి ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోటపల్లి ఎస్సై రాజేందర్ సూచించారు. బ్రాహ్మణపల్లి గ్రామం సమీపంలోని ఒర్రెతో పాటు అడవిలో ఉన్న లోతొర్రె, మల్లంపేట గ్రామం సమీపంలోని మరో ఒర్రె ఉధృతంగా ప్రవహిస్తున్న వాటిని పర్యవేక్షించారు. ఈ విషయాన్ని గ్రహించి ఈ మార్గం లో ఎవరు ప్రయాణాలు చేయకుండా ఉండి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖ కు సహరించగలరని తెలిపారు.


# రాయికల్ లో భారీ వర్షం

**పొంగిపొర్లుతున్న వాగులు**




**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంతో పాటు పల గ్రామాల్లో శుక్రవారం రాత్రి నుండి శనివారం వరకు కురిసిన భారీ వర్షంతో వాగులు పొంగి పొర్లుతున్నాయి. వరద నీరు చేరి చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. రాయికల్, మైతాపూర్, రాయికల్, ఇటిక్యాల, మూటపెల్లి, కొత్తపేట, వస్తాపూర్, ఆలూర్ తదితర గ్రామాల్లో వర్షాల వల్ల వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. స్థానిక తహసీల్దార్ ఉదయ్కుమార్, ఆర్ఐలు పద్మయ్య, దేవదాస్లు ప్రజలను అప్రమత్తం చేసారు. రాయికల్ మండలం జగన్నాథ్పూర్, బోర్నపెల్లి శివారులో నుండి గోదావరి నది వరద నీటితో ప్రవహిస్తుంది. అధికారులు గోదావరి నది ఉధృతిని పరిశీలించి ప్రజలను అనప్రమత్తం చేసారు.

# కోయిల్ సాగర్ లో నిలకడగా నీటిమట్టం



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 16 :** మహబూబ్ నగర్ జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ లో శనివారం నీటిమట్టం నిలకడగా ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రాజెక్టులో ఈనెల 15న పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు 5 షెట్టర్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. అయితే ప్రాజెక్టులకు వచ్చి చేరే నీరు శనివారం తగ్గు ముఖం పట్టడంతో కేవలం 2 షర్టులు మాత్రమే తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి వచ్చి చేరే కోయిలకొండ, అంకిళ్ళ వాగుల ఉధృతి కూడా బాగా తగ్గింది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు ఉండగా, ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 31.7 ఫీట్లకు చేరింది.

# రాయికల్‌లో అంతర్రాష్ట్ర దోపిడి దొంగల ముఠా అరెస్ట్





- 12 తులాల బంగారం, రూ.15 వేలు, కారు స్వాధీనం
- 30కి పైగా కేసుల్లో నిందితులుగా వెలుగులోకి
- జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ వెల్లడి

**నేటి సాక్షి - రాయికల్ :** జగిత్యాల జిల్లా రాయికల్‌లో అంతర్రాష్ట్ర దోపిడి దొంగల ముఠా ఉచ్చులో పడింది. శనివారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ రఘుచందర్ వివరాలు వెల్లడించారు. నమ్మదగిన వారు ఇచ్చిన సమాచారం మే-రకు రాయికల్ శివారు లలితమాత ఆలయం సమీపంలోని మామిడి తోటలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ సు-ధీర్‌రావు బృందంతో అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలపల్లి గ్రామానికి చెందిన వనం పాపయ్య, జగిత్యాల మండలం టీఆర్‌నగర్‌కు చెందిన వనం రాము, దాసరి రవి ఉన్నారని తెలిపారు. మరో నిందితుడు నిజామాబాద్ జిల్లా బాన్సువాడకు చెందిన జగన్నాథం కృష్ణ పరారీలో ఉన్నాడని డీఎస్పీ వివరించారు. ఈ ముఠాపై గతంలో రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఆరు కేసులు నమోదు కాగా, మొత్తం 30కి పైగా దొంగతనాల్లో వీరు నిందితులుగా ఉన్నారని రఘుచందర్ వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి 12 తులాల బంగారం, రూ.15 వేల నగదు, మూడు సెల్‌ఫోన్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జగిత్యాల, రాయికల్, మల్యాల, భూపాలపల్లి, భద్రాచలం పరిసర ప్రాంతాల్లో వీరు దొంగతనాలు జరిపినట్లు డీఎస్పీ వెల్లడించారు. వీరిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన సీఐ సుధాకర్, ఎస్ఐలు సదాకర్, సుధీర్‌రావు, సిబ్బంది గంగాధర్, సుమన్‌లను డీఎస్పీ అభినందించారు.

# ఆడికృత్తిక మహోత్సవాలకు చెవిరెడ్డి సారె సమర్పణ



- ఆనందగిరి, పద్మగిరి క్షేత్రాలకు పట్టు వస్త్రాలు
- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెంట భారీగా వెళ్లిన నేతలు
- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆడికృత్తిక మహోత్సవాలను పురస్కరించుకుని పాకాల, తిరుపతి రూరల్ మండలాల్లో శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయాలకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబీకులు సారెను సమర్పించారు. ప్రతి ఏటా ఆడికృత్తిక ఉత్సవాలకు సారెను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మేరకు తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలు, పూలు, రకరకాల పండ్లు, పసుపు, కుంకుమలతో సారెను తీసుకువెళ్లి సమర్పించారు. తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, జిల్లా వైఎస్‌ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు సారెను తీసుకు వెళ్లగా వారి వెంట వందలాది మంది పార్టీ నేతలు, కార్యకర్తలు వెళ్లారు. ముందుగా పాకాల మండలం ఊట్లవారిపల్లి వద్దనున్న ఆనందగిరి శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి వారికి పట్టు వస్త్రాలను అందించారు. ఈ క్రమంలో పాకాల మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయం వద్దకు చేరుకుని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. శనివారం ఉదయం 7గంటలకు ఆలయం వద్దకు చేరుకున్న మోహిత్‌రెడ్డి 8గంటలకు ఆలయంలో పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం స్వామి దర్శనం చేసుకోగా ఆలయ అధికారులు ఆయనకు మర్యాదలు చేసి వేద ఆశీస్సులు అందించారు. అనంతరం స్వామి వారి ప్రతిమను అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు. పద్మగిరి కొండపై పూర్ణకుంభ స్వాగతం పద్మగిరిపై వెలసిన శ్రీబాలజ్ఞాన దండాయుధపాణి ఆలయంకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలను తుడా మాజీ ఛైర్మన్, వైఎస్‌ఆర్‌సీపీ చంద్రగిరి నియోజక వర్గం ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందజేశారు. ప్రతి ఏటా తన తండ్రి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆడికృత్తిక రోజున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుండటంతో ఈ ఏడాది ఆయన స్థానంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వస్త్రాలు సమర్పణ చేశారు. ఆలయం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శనానంతరం వేద పండితుల ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తిరుపతి రూరల్ మండలం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అందరివాడు గౌతు లచ్చన్న స్వాతంత్ర్య సమరయోధుడు



- మొట్టమొదట బీసీ గణణకు శ్రీకరం చుట్టిన మహోన్నత వ్యక్తి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్
- సర్దార్ గౌతు లచ్చన్న జీవితం యువతకు స్ఫూర్తిదాయకం
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, ఆగస్టు 16** :వచ్చే ఏడాది నాటికి ఇరువారంలో సర్దార్ గౌతు లచ్చన్న పేరుతో కమ్యూనిటీ హాల్ ఎన్ని ఇస్తామన్న ప్రజాప్రతినిధుల స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు ఉద్యమ కారకుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ఆధునిక యుగానికి స్ఫూర్తిదాయకమని, ఆ మహోన్నత వ్యక్తి అందరు వాడని.. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ కొనియాడారు. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను శనివారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ముఖ్య అతిథిగా హాజరు కాగా..,చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత అతిథులుగా హాజరయ్యారు. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి పుష్పాలు సమర్పించారు. అలాగే ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ. బీసీ కులాలను మొట్టమొదట గణన చేసిన వ్యక్తిసర్దార్ గౌతు లచ్చన్న అన్నారు. 1909 ఆగస్టు 16న అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీ, శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారనీ.,. చిన్ననాటి నుంచే సామాజిక చైతన్యం కలిగి స్వాతంత్ర్యోద్యమంలో చు-రుకుగా పాల్గొనేవారని తెలియజేశారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, ఇతర ప్రధాన పోరాటాలలో కూడా భాగస్వామిమయ్యారని,.. బెర్హంపూర్, రాజమండ్రి జైళ్లలో కఠిన కారాగారవాసంతో పాటు అనేక సార్లు జైలు జీవితం అనుభవించారనీ గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా, పార్లమెంట్ సభ్యులుగా ప్రజలకు సేవలందించి ప్రజల హృదయాలలో జరగని ముద్ర వేశారని తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న చూపిన మార్గం, చేసిన త్యాగం, సాధించిన విజయాలు ఈ రోజు కూడా సమాజానికి దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయన్నారు. చిత్తూరు నగరంలోని ఇరువారంలో వచ్చే సంవత్సరం లోపు కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ..స్వాతంత్ర్యోద్యమం, జమీందారీ వ్యతిరేక పోరాటం, హరిజన సేవ, మద్యపాన నిషేధం వంటి రంగాల్లో లచ్చన్న చేసిన సేవలు చిరస్మర ణీయమన్నారు. సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం శ్రమించారని గుర్తుచేశారు. సర్దార్ గౌతు లచ్చన్న చూపిన ఆత్మీయత, త్యాగం, పోరాట స్ఫూర్తిని యువత తమ జీవితాలలో ఆచరించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి వం-సలో ముందు ఉండాలని తెలిపారు . ప్రజా సంక్షేమాన్ని కోరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బలహీనవర్గాలకి అనేక సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో ప్రగతి పదంలో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, మొదలియార్అధ్యక్షులు త్యాగరాజన్, సి ఆర్ రాజన్, బీసీ సంక్షేమ అధికారులు రుబ్బాని, బీసీ లీడర్లు, అంతకు మునుపు సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
17 ఆగస్టు 2025


# హిందూ బంధువులందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు

- కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 16 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ లో శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.... శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు అబిడ్స్ లోని ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మరియు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని భగవాన్ శ్రీ రాధాకృష్ణ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ హిందూ బంధువులందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం ధర్మానికి, నైతికతకు మరియు ప్రజాస్వామ్యానికి నిలువెత్తు ఉదాహరణ అని యువత ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని మంచి మార్గంలో నడిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి



ముకేశ్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, భీమ్ రాజ్, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, రాజశేఖర్, భువనచందర్, యాతం వెంకటేష్ యాదవ్, నిఖిల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ అరేబియా జెద్దాలో రక్త దాన శిబిరం




- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్న తెలుగువారు

**నేటిసాక్షి, రాయికల్ :** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సటా) ఆధ్వర్యంలో జెద్దా నగరంలో రక్త దాన శిబిరం శుక్రవారం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు మల్లేశం పిలుపు మేరకు సంస్థ సభ్యులు ఈ కార్యక్రమం విజయవంతంగా జరిపారు. జెద్దాలో చాప్టర్ అధ్యక్షులు అంజాద్, ఉపాధ్యక్షులు జాడి మల్లేశం, జనరల్ సెక్రటరీ సైయ్యద్ ఇమ్రాన్, సటా రియాద్ చాప్టర్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ పాల్గోన్నారు. మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ "కుల, మత భేదాలు లేకుండా మనం అందరం ఒకటిగా కలిసి ఈ రక్త దాన శిబిరం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సౌదీలో మన తెలుగు కుటుంబాలకు ఇది ఒక చారిత్రక సంఘటన." "ఏ పరిస్థితులలోనైనా మనం ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. మనం ఎదగడమే కాకుండా, ఇతరులను కూడా ఎదగనిచ్చే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలాగే కోర్ టీం సభ్యులుగా బదనకంటి నారాయణ, తేజవత్ ప్రకాష్, రుద్రారం లింగం, చంద్రయ్య, పుడారి, శ్రీకాంత్, జుమ్మార్, గణేష్ లింగాల, సతీశ్, రాము, నాగరాజ్, కృష్ణ కోదండం, వనరాజ్ విష్ణు, ఫయాజ్, మహమ్మద్, కిరణ్, రమేష్ గౌడ్, గురునాథం మల్లయ్య, చిరునాథం నాగరాజు, శర్వాణి విద్యాధరణి, కోకిల లోకేష్, నూర్ మహమ్మద్, సింగు నరేష్, శహబాజ్ అహ్మద్, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిథున్ సురేష్, ముదిగొండ శంకర్, వీరవల్లి యోగేశ్వరా రావు, మురళి క్రిష్ణ బూసి, నయీమ్, అయాజ్, ముజామిలుద్దీన్, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు దుర్భాషలాడిన శ్రీధర్ రెడ్డినీ అరెస్ట్ చేయాలి

- మాల మహనాడు జాతీయ కార్యదర్శి బండి అశోక్ డిమాండ్

**నేటి సాక్షి ఆత్మకూరు :** సీనియర్ జర్నలిస్టు కంకణాల సంతోష్ ను అగ్రకుల అహంకారంతో దుర్భాషలాడిన తుమ్మ శ్రీధర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి బండి అశోక్ డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ లోని అమరావతి కాన్ఫరెన్స్ హాల్ లో మాలమహానాడు అత్యవసర సమావేశం పనికల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ కార్యదర్శి బండి అశోక్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విప్లవ, సామాజిక ఉద్యమ నాయకుడైన కంకణాల సంతోష్ ఎదుగుదలను ఓర్వలేని, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి అగ్రకుల దుర అహంకారంతో సంతోష్ పై ఒక వాట్సప్ సమూహంలో దుర్భాషలాడుతూ పోస్టులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీధర్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినప్పటికి పోలీసులు అరెస్టు చేయకపోవడం శోచనీయం అన్నారు. శ్రీధర్ రెడ్డి గతంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో జర్నలిస్టుల సొమ్మును అక్రమమార్గంలో కాజేశారనే ఆరోపణలతో



ప్రస్తుతం ఉన్న ప్రెస్ క్లబ్ కమిటీ పోలీస్ కమిషనర్ కు పిర్యాదు చేసిందని, శ్రీధర్ రెడ్డిపై ఇట్టి విషయంపై కేసు కూడా నమోదు అయ్యిందన్నారు. జర్నలిస్టు నాయకుడి పేరుతో ప్రెస్ క్లబ్ సాక్షిగా జర్నలిస్టుల సొమ్మును మింగిన జర్నలిస్టుల ద్రోహి తుమ్మ శ్రీధర్ రెడ్డి అని ఆరోపించారు. ఇలాంటి నేర ప్రవృత్తి కలిగిన శ్రీధర్ రెడ్డినీ వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య, గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షుడు అంకేశ్వరుడు రామచంద్రరావు, కొరివి అనిల్, నూనె రాములు, పోతుల కొమ్మాలు, సురాసి విక్రం కుమార్, మల్లం రాజ్ కుమార్, పాడుగుల నరసయ్య, వంగేటి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ని సన్మానించిన యూత్ కమిటీ సభ్యులు



**నేటి సాక్షి ఆత్మకూర్ :** భారతీయ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే,ఈ వేడుకల్లో భాగంగా వరంగల్ మహనగరం కాశిబుగ్గ తిలక్ రోడ్ ఎల్బీనగర్ లోతుకుంట లో శనివారం మన యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జనం స్ఫూర్తి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పెండెల శ్రీనివాస్ సేవలను గుర్తించి శాలువాతో ఘనంగా సత్కరించారు,అనంతరం యూత్ అధ్యక్షులు ల్యాదల్ల రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి, వార్తల సేకరణలో పాటు, వరంగల్ నగరంలో మన్నలు పొందుతున్న మంచికి మారుపేరు శాంత గుణం గల వ్యక్తి పెండెల శ్రీనివాస్, ప్రజల నుండి ఏ సమస్య ఉన్న సాధ్యమైనంత వరకు ప్రజా ప్రతినిధులు గాని, అధికారులతో మాట్లాడి ఆ సమస్యను తీర్చే వరకు వదిలిపెట్టడని పేర్కొన్నారు, పలు డివిజన్ లో సిసి రోడ్ డ్రైనేజీ, వీధిలైట్స్, పారిశుద్ధ చెత్తాచెదారం,భూ కబ్జా భూములపై, పలు అంశాలపై అవగాహన కలిగి వార్త రూపంలో, ప్రజల సమస్యలపై అధికారులకు ప్రజా ప్రతినిధులకు,సమాజ అభివృద్ధిలో వారధిగా విలేకరిగా పాత్ర పోషిస్తున్నారని తెలిపారు, శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ సన్మానంలో వలన మరింత బాధ్యత పెరిగిందని ఎప్పటికీ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులపై వార్త రూపంలో పోరాడుతానని, సన్మానించిన యూత్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి అజయ్ కుమార్, కోశాధికారి బిర్రు రాజు, ఉపాధ్యక్షులు బిర్రు సంపత్,సహాయ కార్యదర్శి ఈసంపల్లి కుమారస్వామి, సహాయ కో కార్యదర్శి ఇమ్మడి రాజు, ఆర్గనైజర్ దౌడు నిఖిల్ కార్యవర్గ సభ్యులు,అందరు పాల్గొన్నారు

# ధన్వాడలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**నేటి సాక్షి నారాయణపేట ఆగస్టు 16 :** శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ధన్వాడ మండల కేంద్రంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉన్న కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పంది రామచంద్రయ్య యాదవ్ రఘువీర్ యాదవ్ కురుమూర్తి యాదవ్ రాము యాదవ్ గొల్ల మధు యాదవ్ ఆనంద్ యాదవ్ రాజు యాదవ్ మహేష్ యాదవ్ యాదవ కుల బంధువులందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా చిన్నారి వేషధారణ.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సాకేత్ నగర్ లో నివాసం ఉండే సి.సతీష్ కుమార్ తన మనమరాలు చిన్నారి కశ్వీ ని గోపిక వేషధారణలో కుటుంబ సభ్యులు తాతయ్య సి.సతీష్ కుమార్ నాయనమ్మ సి.రంజన కొడుకు సి.సందీప్ కుమార్, కోడలు సి.నిఖిత తన చిన్న కుమారుడు సి.విజయ్ కుమార్ చిన్నారి కశ్వీ ని శనివారం అందంగా అలంకరించి శ్రోతలకు, దృశ్యకారులకు కనువిందుగా చేశారు.కశ్వీ ని అంగ రంగ వైభవంగా అలంకరించి కుటుంబ సభ్యులందరూ ఆనంద పరవశులయ్యారు. చిన్నారి కశ్వీ ని చూడముచ్చటగా కనువిందు చేశారు.చిన్నారి కశ్వీ ని చూసి తాతయ్య, నాయనమ్మ, కుమారుడు, కోడలు, చిన్న కుమారుడు, కుటుంబ సభ్యులు అందరూ అపురూపంగా చూసుకొని ఆనంద పరవశులయ్యారు. చుట్టుపక్కల ఇండ్లవారు చిన్నారి కశ్వీ ని చూసి పరవశించి శు భాశీస్సులు అందజేశారు. తాతయ్య, సి.సతీష్ కుమార్, నాయనమ్మ సి.రంజన, తన మనవరాలికి దిన దిన ప్రవర్ధమానమై శోభాయమానమై వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందజేశారు.

# వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

గౌతమి మోడల్ హైస్కూల్లో.



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 16 :** మరికల్ మండల పరిధిలోని గౌతమ్ మోడల్ హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూరచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి గారు విచ్చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గౌతం మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి గారు ప్రిన్సిపల్ రాధిక మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు అందించిన ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 16 :** వివిధ రకాల అనారోగ్య సమస్యలతో వైద్యం చేయించున్న వారికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూసుమంచి మండల కేంద్రంలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆయా లబ్ధిదారులకు శనివారం చెక్కులను పంపిణీ చేశారు.. మొత్తం 90 మంది లబ్ధిదారులకు 30 లక్షల 29 వేల రూపాయల విలువైన చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి , జొన్నలగడ్డ రవి కుమార్,మంకెన వాసు , బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి , కంచర్ల జీవన్ రెడ్డి , యడవల్లి రాంరెడ్డి, జర్పుల శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# కాలభైరవ ఆలయంలో( శ్రీకృష్ణ) అష్టమి విశేష పూజలు

**కార్యనిర్వహకులుగా పూజల ప్రభాకర్, శామీర్పేట రాకేష్ రెడ్డి, షామీర్పేట వినోద్ రెడ్డి,**



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 17 :** ఉప్పల్ బాగయత్తులో స్వయంభుగా వెలసిన కాలభైరవ ఆలయంలో ఆలయ కమిటీ పూజల ప్రభాకర్, శామీర్పేట రాకేష్ రెడ్డి, శామీర్పేట వినోద్ రెడ్డిని నూతన కార్యనిర్వహాక లువుగా నిర్ణయించడం జరిగింది, ఆలయ పూర్తి బాధ్యతలు అభివృద్ధిలో కూడా ముందుండాలని నిర్దేశం చేసింది శనివారం (కృష్ణ) అష్టమి సందర్భంగా ఆలయంలో విశేష పూజలు అష్టమి ప్రత్యేక హెూమాలు కోట ఉషారాణి బాలకృష్ణ పంతులు ఆధ్వర్యంలో వైభవంగా జరుపబడ్డాయి అష్టమి సందర్భంగా ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులు కుష్మాండ దీపాలను వెలిగించి స్వామివారికి మొక్కుకొని ఆలయ పూజారి కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు ఆశీర్వాదాలు తీసుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు (కృష్ణ)అష్టమి సందర్భంగా ఆలయ కమిటీ పూజల ప్రభాకర్ షామీర్పేట్ రాకేష్ రెడ్డి షామీర్పేట వినోద్ రెడ్డి లను కోట ఉషారాణి బాలకృష్ణ పంతులు శాలువాలతో సన్మానించి దీవించారు పూజల ప్రభాకర్ షామీర్పేట రాకేష్ రెడ్డి షామీర్పేట వినోద్ రెడ్డి కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ పొట్లూరి ఉపేందర్ బొమ్మల సుధాకర్ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డిగారి సంజీవరెడ్డి ఏలూరు నరసింహారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కాలభైరవ ఆలయ భక్తులకు శుభాకాంక్షలు అందజేశారు.

# కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ ఎస్పీ




**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 16 :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్. ఈ రోజు కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో స్టేషన్ రికార్డులు, కేసుల ప్రోగ్రెస్, సీసీ కెమెరా పర్యవేక్షణ, ఆయుధాల భద్రత, స్టేషన్ పరిశుభ్రత తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ .స్టేషన్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు. ఎల్లవేళ అందుబాటులో ఉండాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల్లో న్యాయం పట్ల విశ్వాసం పెంచేలా పని చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అంతేకాక, స్టేషన్ పరిధిలో నేరాల నివారణకు గ్రామస్థాయిలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ద్వారా, ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా.ఎస్పీ.తో కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం, సిఐ ప్రేమ్ కుమార్, ఎస్ ఐ లు ఉన్నారు.

# ఉప్పల్ ఓల్డ్ విలేజ్ లో సీసీ రోడ్, డ్రైనేజీ నిర్మాణ పనులు



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 16 :** ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో 58 లక్షల తో సీసీ రోడ్డు ,92 లక్షలతో డ్రైనేజీ పనులు శనివారం పరిశీలించారు ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్ తో కలిసి ఓల్డ్ భరత్ నగర్ లోని అమృత్ రెడ్డి సంఘము ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు త్వరలోనే ఉప్పల్ డివిజన్‌లోని మిగత ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న ఒపెన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, భూసం రఘునాథరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, బుర్ర ఈశ్వర్ గౌడ్,వేముల పరమేష్, నల్ల రాజిరెడ్డి, స్వర్ణాకర్, అన్నపురెడ్డి చంద్రారెడ్డి, శివ యాదవ్, బల్ల పరమేష్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,బజార్ నవీన్ గౌడ్, రంగుల శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంత ఎత్తుకు ఎదిగిన చందుర్తి మండలాన్ని మరిచిపోను

- **చందుర్తి మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలు ప్రారంభం..**
- **హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**
- **ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** ఇందిరా మహిళా శక్తి కింద చందుర్తి మండల కేంద్రంలో తులసి గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు %ఒ% విత్తనాలు దుకాణాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు. అనంతరం రైతు వేదికలో అర్హులైన 41 మంది లబ్దిదారులకు 14 లక్షల 07 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ రైతు ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు . రైతులకు ఎరువులను ఫ్యాక్స్, ఆగ్రోస్ వంటి కేంద్రాల ద్వారా పంపిణీ చేశామని,ప్రజా ప్రభుత్వంలో ఐకేపీ సెంటర్ కు సంబంధించి మహిళ సంఘాల వారితో కూడా ఎరువుల దుకాణాలు ప్రారంభం చేసుకుంటున్నాం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసే ప్రభుత్వం అని ఆనాడు వైస్ రాజశేఖర్ రెడ్డి,మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి గా ఉన్నప్పుడు రైతు రుణమాఫీ చేస్తే ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో లోని ప్రజా ప్రభుత్వం లో ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తే ప్రస్తుత 2లక్షల పై ఉన్న వారికి కూడా రు-ణమాఫీ అయ్యేదిని,గత ప్రభుత్వ అసమర్థత కారణంగా కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు,రైతుల ప్రయోజనం కోసం1 లక్ష రూపాయలు నిధులు రైతులకు ఖర్చు చేసాం అన్నారు గతంలో వడ గుడ్ల వర్షం పడి పంట నష్టం అయితే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.. కానీ ప్రజా ప్రభుత్వం లో నష్ట పరిహారం చెల్లించడం జరిగిందన్నారు.

### కేంద్ర ప్రభుత్వం చర్యల వలన యూరియా కొరత

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వనికి పంపించాల్సిన ఎరువుల వాటా పంపడం లేదని,నరేంద్ర మోడీ కూడా తన మాన్ కి బాత్ లో ఎకరానికి 1 బస్తా వాడాలని చెప్పారు కానీ కింది స్థాయి నాయకులు ఎరువులు ఏవి అంటున్నారని,వల్లే కట్టడి చేస్తారు వల్లే ఎరువులు ఏవి అంటున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్కడ ఎరువుల ఇబ్బంది ఉన్న అధిగమించే ప్రయత్నం చేస్తాం అన్నారు. కొందరు రైతులను అడ్డు పెట్టుకొని వ్యక్తిగత మైలేజ్ పెంచుకోవాలని చూస్తున్నారని, రైతుల పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవలన్నారు. యూరియాను కేంద్ర ప్రభుత్వం అనుకున్న దానికంటే తక్కువ సరఫరా చేయడం వల్ల ఇబ్బంది తలెత్తుతుందనారు. అయిన అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఏక్కడ ఇబ్బంది లేకుండా చూస్తున్నారని,రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

### చందుర్తి మండల అభివృద్ధికి కృషి..

రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండల అభివృద్ధికి కృషి చేస్తానని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలసి మన ప్రాంతంలో పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగిందన్నారు.. చందుర్తి మోత్కూరావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయని ప్రస్తుతం 7 కోట్ల నిధుల ఉన్నాయని, మరో 10 కోట్లు నిధులు అవసరం ఉందని తెలిపారు.. త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభం అవుతున్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళు_న్నని,కేవలం ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. పది సంవత్సరాలు గా పడవు పడ్డా ప్రాజెక్టు లను పూర్తి చేస్తున్నాం అన్నారు. మూడు రోజుల క్రితం సాగు నీటి రంగం పై హైదరాబాద్ లో సాగునీటి ప్రాజెక్టుల పై సమావేశం ఏర్పాటు చేసి పలు ప్రోజెక్టుల పై చర్చించడం జరిగిందన్నారు. ఆశిరెడ్డి పల్లి కొత్త చెరువు, సనుగుల ఎర్ర చెరువు పటేల్ చెరువులను అనుసంధానం కాల్వతో అనుసంధానం చేశామన్నారు.కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు లాగా ఎర్ర చేరువు పటేల్ చెరువు ను ప్రాజెక్టు లాగా అభివృద్ధి చేసే అవకాశాలు పరిశీలిస్తున్నామన్నారు. తద్వారా చందుర్తి మండలం భూ గర్భ జలాలు పెరిగి రైతులకు సాగు,త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 66 శాఖలతో గాయత్రి బ్యాంక్ సేవలు




- **రూ.3428.46 కోట్లతో 66 శాఖలతో గాయత్రి బ్యాంక్ సేవలు**
- **త్వరలో మరో 15 శాఖలు ఏర్పాటు**
- **గాయత్రి బ్యాంక్ ఉపాధ్యక్షులు రవికుమార్ వెల్లడి**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** రూ.3428.46 కోట్ల వ్యాపారంతో 66 శాఖలతో అభివృద్ధి పథంలో గాయత్రి బ్యాంకు ఉందని బ్యాంకు ఉపాధ్యక్షులు సోమిశెట్టి రవికుమార్ అన్నారు. శనివారం జరిగిన 'ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు' సర్వ సభ్య సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ..బ్యాంకు స్థాపించిన 25 సంవత్సరాల కాలంలో 7 లక్షల 88 వేల మంది వినియోగదారులను కలిగి 3428.46 కోట్ల వ్యాపారంతో మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుగా అవతరించిందని తెలిపారు.బ్యాంక్ అభివృద్ధికి కారణమైన బ్యాంకు ఖాతాదారులకు, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.201 బ్యాంకింగ్ కరెస్పాండెంట్స్ ని నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకొని వచ్చామని వివరించారు.ఏ-క్లాస్ బ్యాంకు'గా 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ.26 కోట్ల 7 లక్షల నికర లాభాన్ని నమోదు చేసుకొని స్టాటుటరీ ఆడిటర్లచే ఏ-క్లాస్ బ్యాంక్ గా వర్గీకరించబడ్డామని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరాంతానికి రూ.4200 కోట్ల వ్యాపార లక్ష్యాన్ని, లక్ష నూతన ఖాతాధారులను సేకరించే సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. త్వరలో మరో 15 బ్రాంచ్ ల ఏర్పాటు అంతే కాకుండా త్వరలో నూతనంగా 15 బ్రాంచీలు ప్రారంభించుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, తద్వారా మొత్తం 81 బ్రాంచీల నెట్వర్క్‌కి గాయత్రి బ్యాంకు చేరుకోబోతుందని రవికుమార్ అన్నారు.

### ఖాతాదారులకు పారదర్శక సేవలు

బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ గడిచిన 25 సంవత్సరాల కాలంలో తమదైన శైలిలో వినియోగదారులకు అనుకూలమైన వేళలలో పారదర్శకమైన సత్వర సేవలందిస్తూ మర్చి నాటికి బ్యాంకు డిపాజిట్లలో 21.30 శాతం వృద్ధి సాధించి 1790 కోట్ల 37 లక్షల డిపాజిట్లను కలిగి ఉందన్నారు.అలాగే ఋణాలలో 28.79 శాతం వృద్ధితో 1353 కోట్ల 32 లక్షల ఋణ నిలువ, 474 కోట్ల పెట్టుబడులను కలిగి, 26 కోట్ల 7 లక్షల నికర లాభాన్ని ఆర్జించి 146 కోట్ల నెట్వర్క్ కలిగి ఉన్నామని తెలిపారు.బ్యాంకు ఖాతాదారుల సేవే లక్ష్యంగా AePS, UPI, మొబైల్ బ్యాంకింగ్, టోల్-ఫ్రీ బ్యాంకింగ్, IMPS వంటిసేవలను అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 201 బ్యాంకింగ్ కరెస్పాండెంట్ (బి.సి)లను నియమించామని, త్వరలో మరిన్ని గ్రామాలకు బి.సి సేవలను విస్తరింపజేస్తామని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 108 ఆన్సైట్ ఏటిఎంల ద్వారా రూ 1287.71 కోట్ల ఏటిఎం లావాదేవీలను, 445.36 లక్షల సంఖ్యలో యు.పి.ఐ లావాదేవీలను నమోదు చేశామని తెలియజేశారు.తమ వంతు సామాజిక బాధ్యతగా బ్యాంకు సేవింగ్ ఖాతాపై 1 లక్ష రూపాయల ప్రమాద భీమా సౌకర్యాన్ని అందించడం జరుగుతుందని ఈ స్కీమ్ ద్వారా ఇప్పటి వరకు ప్రమాదవశాత్తు మరణించిన 566 మంది ఖాతాదారుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున అందించి వారి కుటుంబాలకు ఆసరాగా నిలవడం జరిగిందన్నారు.

### ప్రమాద బీమా చెక్కుల అందజేత

ఈ సమావేశంలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాదారులైన కొలపాక దినేష్, నాగుల భరత్ యొక్క కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయల చొప్పున ప్రమాద భీమా చెక్కులను అందించారు.సమావేశంలో బ్యాంకు ఉపాధ్యక్షులు ఎస్.రవి కుమార్, డైరెక్టరైన బి.మల్లేశం, జె.ప్రసాద్, ఆర్. సాంబమూర్తి, వాసాల శ్రీనివాస్, జె.రాజమురళి, ఆర్. సతీష్, బి. కరుణ శ్రీ, బి. పద్మజ, బి. విజయ్, గెల్లి దయాకర్, పాల్గొన్నారు.

# ఎస్సై పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు

**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి మండలం సుంపుటం గ్రామానికి చెందిన అల్గం కిష్టయ్య భార్యాభర్తల విషయంలో గొడవలు రావడంతో భర్తపై నీల్వాయి పోలీస్ స్టేషన్ పిర్యాదు చేయగా భర్తను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన ఎస్సై సురేష్ పైసల కోసం విచక్షణ రహితంగా కొట్టడం దారుణం అని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు రజాక్ అన్నారు.బాధితుని పిరుదుల మీద ఇష్టం వచ్చినట్టు, ప్రాణాలు పోయేటట్టు కొట్టడం వారి యొక్క దాంపత్య జీవితానికి పనికి రాకుండా కొట్టడం విడ్డురం అని అతి త్వరలో దీనిపైన హైదరాబాద్ మానవ హక్కుల కమిషన్ ని కలిసి పిర్యాదు చేయడం జరుగుతుందని బాధితుడు కిష్టయ్య ఇదివరకే కోటపల్లి సిఐ,ఎసిపి ని కలసి వివరించడం జరిగింది.సోమవారం రామగుండం కమిషనర్ ని కలవడం జరుగుతుందని బాధితునికి తగు న్యాయం చేసేదాక మాపోరాటం ఆగదు అని మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుబిడే వెంకటేష్,మాజీ సర్పంచ్ కొండగొర్ల బాపు ఉన్నారు.



# శాంతియుత రాజ్య స్థాపన సీపీఐ లక్ష్యం

- ప్రజాస్వామ్యం, లౌకికవాద రక్షణ కోసం బలంగా నిలబడాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు
- తిరుపతిలో జనసేవ దళ్ రెండు రోజుల శిక్షణ శిబిరం ప్రారంభం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** శాంతియుత రాజ్య స్థాపన కోసం సీపీఐ నాయకత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. తిరుపతి బైరాగిపట్టెడలోని సీపీఐ కార్యాలయంలో శనివారం 'జనసేవ దళ్' రెండు రోజుల శిక్షణ శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ కమ్యూనిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ సౌభాగ్యం కోసం అందరూ కలిసి పాటుపడాలని సూచించారు. సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటైన 'జనసేవ దళ్' విపత్తులు, పార్టీపై వ్యతిరేక శక్తుల నుంచి రక్షణ కవచంలా నిలుస్తుందని, ఈ దిశగా యువతకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలను కాపాడేందుకు జనసేవ దళ్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సీపీఐ 100వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా, ఈ డిసెంబర్ 26 నాటికి పార్టీ శత వార్షికోత్సవం జరుపుకోనుందని, ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలో, రాష్ట్రంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయని, అయితే రాజ్యాంగ వ్యతిరేక శక్తులు అధికారాన్ని కైవసం చేసుకుని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ, అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ, కార్పొరేట్, మతోన్మాద శక్తుల నుంచి 140 కోట్ల భారతీయులకు విముక్తి కల్పించే బాధ్యత యువ కమ్యూనిస్టులు, అభ్యుదయ శక్తులు, మేధావులపై ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగం, పార్లమెంట్ ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని కాపాడుకోవడానికి అవసరమైతే రక్తతర్పణ చేయడానికైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలో 80శాతం ప్రజలు కష్టాల్లో ఉన్నారని, వారి శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదని, 100కి ఒక శాతం మాత్రమే ఉన్న కార్పొరేట్లు 40 శాతం సంపదను ఆక్రమించుకుని, మిగిలిన 99 శాతం ప్రజలు 60 శాతం మిగిల్చారని విమర్శించారు. ఈ పరిస్థితులు మారాలంటే సీపీఐ దేశానికి సరైన మార్గదర్శకత్వం అందించాలని, వామపక్ష శక్తులు, లౌకికవాదులు, అంబేద్కరిస్టులు, దేశభక్తులను ఒక తాటిపైకి తీసుకొచ్చే బాధ్యత సీపీఐపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యంతో బీజేపీ హిందూ మత భావనను రాజకీయాలతో ముడిపెట్టి ఓట్లు సంపాదిస్తోందని, రాజకీయాలు, మతం వేరని, భారతీయ సంస్కృతి భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉందని ఆయన వివరించారు. ఈ సంస్కృతిని కాపాడుకుంటూ, 140 కోట్ల ప్రజలకు సురక్షిత, శాంతియుత జీవనం కోసం సీపీఐ అంకితమైన పార్టీగా నిలుస్తుందని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ,సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి, నగర కార్యదర్శి విశ్వనాథ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు బండి చలపతి, ఉదయ్ కుమార్, ప్రవీణ్, వినయ్, ఏ ఐ వై ఎఫ్ నాయకులు శశి కుమార్ కత్తి రవి, రామకృష్ణ, మాజీ నాయకులు రామచంద్రయ్య, బాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలుపుకున్న..ఎమ్మెల్యే బిఎల్ఆర్



- సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ అద్భుత కృషితో హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు...
- ఎట్టకేలకు సాకారమైన జర్నలిస్టుల కల...ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** దశాబ్ద కాలంగా ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న మిర్యాలగూడ జర్నలిస్టుల కల సాకారమయ్యింది. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా మాట ఇచ్చి, ఎమ్మెల్యేగా ఇచ్చిన మాట నిలుపుకొని, విలేఖరుల కలను సాకారం చేశారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. విధి నిర్వహణలో తనకు తానే సాటిగా ప్రజాసేవలో నిమగ్నమైన స్థానిక సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జర్నలిస్టుల కలను సాకారం చేసేందుకు అమోఘమైన కృషిని చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా మిర్యాలగూడలో దాదాపు 88 మంది నిరుపేద విలేకరులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాకి ముఖ్య అతిధులుగా నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, డీఎస్పీ రాజశేఖర్ రాజు లతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ విలేకరులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ, విలేకరుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకొని, ముందుకు పోతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, సబ్ కలెక్టర్ల ను ప్రత్యేకంగా అభినందించారు. విలేకరులకు ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకమైన పాత్ర పోషిస్తున్న విలేఖరులకు ఇళ్ల స్థలాలు అందజేయాలంటు ఎప్పటినుండో ప్రభుత్వాలకు విన్నవిస్తూ వస్తున్నారని, గతంలో తాను ఫ్లోర్ లీడర్ గా ఉన్నప్పుడు విలేకరులు చేస్తున్న ఆందోళనలకు మద్దతు తెలిపి తాను అధికారంలోకి వస్తే పంపిణీ చేస్తానని మాట ఇచ్చానని అన్నమాట ప్రకారం పట్టాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని విలేకరుల సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామన్నారు. మిర్యాలగూడ అభివృద్ధిలో పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, స్థానిక అధికారుల సహకారంతో మిర్యాలగూడను అభివృద్ధి పథంలో తీసుకొని పోతామని అన్నారు. ఇంకా ప్లాట్లు అందనివారు ఎలాంటి దిగులు పడొద్దని కొద్ది రోజుల్లోనే మిగిలిన అందరికీ న్యాయం చేస్తామన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ, విలేకరులకు ఇళ్ల స్థలాల పంపిణీ చేసేందుకు రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా గొప్ప నిర్ణయం తీసుకున్నామని, దీనికి స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డిఎస్పీ రాజశేఖర్ రాజు లతో పూర్తి సహకారం అందించడంతో, పట్టాల పంపిణీ సాధ్యపడిందన్నారు. ఇదే చొరవ తో ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేసి, అన్ని సౌకర్యాలతో జర్నలిస్టు కాలనీ కి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు మాట తప్పినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, విలేకరులకు ఇళ్ల స్థలాల పట్టాలను అందజేయటం హర్షణీయమన్నారు. ఈ పంపిణీలో కృషిచేసిన ఎంపి. రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లను విలేఖరులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులందరూ.. అప్రమత్తంగా ఉండండి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్ 966623438కు సమాచారం అందించండి



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద ముప్పు మోసుకొస్తుండగా%ొ% ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదకర వంతెనలు, చెరువులు, ప్రాజెక్టులను నిరంతరం పరిశీలించాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో కలెక్టర్ బి.సత్యప్రసాద్ శనివారం పలు వరద ప్రభావిత ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతారం 'లో-లెవెల్ వంతెన', రాయపట్నం వంతెన, ధర్మపురి గోదావరి పరివాహక ప్రాంతం, నేరెళ్లలో వంతెన, సారంగాపూర్ మండలంలోని రేచపల్లి ఊరు చెరువును పరిశీలించి స్థానిక అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఫీల్డ్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు ఫీల్డ్‌లోనే ఉండాలని సూచించారు. విద్యుత్, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదకర నాలాలు, వంతెనలు, చెరువులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## శిథిలావస్థలో ఉన్న చోట జర భద్రం

పాఠశాలలు, హాస్టళ్లు, పాడైపోయిన భవనాలను గుర్తించి ఖాళీ చేయాలని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోతే వెంటనే తగిన ఏర్పాట్లు చేసి ప్రజలను రక్షించాలన్నారు. రోడ్లపై పడిన చెట్లను తొలగించడంలో, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సమస్యలను నివారించడంలో తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 966623438కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కంట్రోల్ రూమ్ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. గోదావరిలో భక్తులు నిర్లక్ష్యంగా స్నానాలు చేయవద్దని హెచ్చరిస్తూ, నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో మత్స్యకారులు కూడా చేపల వేటకు వెళ్లకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు, రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ సత్యప్రసాద్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి తహసీల్దార్ శ్రీనివాస్, ధర్మపురి సీఐ, ఎస్ఐ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గంజాయిని పట్టుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు




**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 16 :** డిపిఈఓ మల్కాజిగిరి సూచనల మేరకు ఏ ఇ ఎస్ మల్కాజిగిరి పర్యవేక్షణ లో శనివారం ఉదయం 16.08.2025 సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉప్పల్ సిబ్బందితో కలిసి రామంతాపూర్ ఉప్పల్ పరిసర ప్రాంతంలో అక్రమంగా ఎండు గంజాయి రవాణా అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తి లను ఉప్పల్ భాగయత్ ఏరియా లో పట్టుకున్నారు ఏ 1: పి. శివ తండ్రి సుధాకర్ ఐ.డి.ఏ. బొల్లారం, జిన్నారం, సంగా రెడ్డి జిల్లా, ఏ 2: ముకేష్ కుమార్ మహతొ తండ్రి రాజగిరిహి మహతొ ఐ.డి.ఏ. బొల్లారం, జిన్నారం, సంగా రెడ్డి జిల్లాలి వద్ద నుంచి (1.120) కిలోల గంజాయి (2) సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారి పై కేసు నమోదు చెయ్యడం జరిగింది. తదుపరి నిందితులని విచారణ చేయగా ఏ 1 %ు% ఏ 2 ఒరిస్సా రాష్ట్రంలోని నుండి కిలోకు రూ. 3000/- చొప్పున ఎండు గంజాయిని తెచ్చి అవసరమైన వారికి ఎక్కువ ధరలకు చిన్న ప్యాకెట్లుగా చేసి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నారు. ఈ కేసులో బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై సురేష్**



**నేటి సాక్షి - లక్షెట్టిపేట, ఆగష్టు 16(రేగుంట ప్రసాద్) :** రాబోయే 24 గంటలలో అతి భారీగా వర్షాలు కురిసే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై సురేష్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాగులు, కాలువలు, చెరువుల వద్దకు, నీరు అత్యధికంగా ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు వెళ్లరా దన్నారు. నాలాలు, వాగులు ప్రవహిస్తున్న రహదారులు, రోడ్లు దాటవద్దని, చెట్లకింద , పాడైన భవనాల కింద , శిథిలావస్థలో ఉన్న భవనాల కింద ఉండరాదని సూచించారు. కరెంటు స్తంభాలు ముట్టుకోవద్దని వర్షాలకు రహదారులు చిత్తడిగా ఉంటాయి కాబట్టి వాహనాలు నెమ్మదిగా నడపాలన్నారు. అత్యవ సరమైతేనే ప్రయాణాలు చేయాలే తప్ప బయటకు వెళ్ళరాదు అన్నారు. బారీ వర్షాల కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకుందాం మనల్ని మనం కాపాడుకుందాం ప్రజలకు తగు జాగ్రత్తలు సూచనలు తెలిపారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 16 :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో భారీ వర్షాలు రాబోయే 12 గంటల పాటు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పెద్ద వాగు, ఎర్ర వాగు వాటి ఉపనదులు, వాగులు, వంకలు, వొర్రెలు ఉప్పొంగే ప్రమాదం ఉన్నందున ప్రజలెవరూ అత్యవసరమై తప్పితే ఇండ్ల నుండి బయటకు రావద్దు. ఇదివరకే దహేగాం మరియు పెంచికల్పేట్ తహసిల్దారులను ఈ విషయంపై అప్రమత్తం చేయడం జరిగింది. వరద సహాయక చర్యల కోసం రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించడం జరిగింది. భారీ వర్షాల వలన పంట నష్టం జరిగిన రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, ప్రభుత్వం తరపున అందాల్సిన నష్టపరిహారాన్ని వారికి అందించే విధంగా చర్యలు తీసుకుంటాం అని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయిహరీష్ బాబు తెలిపినారు.

# బాల్య మిత్రుడి మృతికి సహాయం



**నేటి సాక్షి ఆత్మకూర్ :** ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1996- 1997 పదవ తరగతి బ్యాచ్ మిత్రుడు మేడిపల్లి రాజేష్ మృతి చెందగా విషయం తెలుసుకున్న తోటి మిత్రులు రాజేష్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, మృతుడి దహన సంస్కారాల నుండి దశదిన కర్మ వరకు ఖర్చు మొత్తం మిత్రులు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు మేడిపల్లి రాజేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అదదండగా ఉంటామని, తమ తోటి మిత్రులకు ఏ ఆపద వచ్చిన మేము వెంట ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వంగాల భగవాన్ రెడ్డి, బూర బాలకృష్ణ, తోట దేవేందర్, లక్కర్స్ కుమారస్వామి, నంద్యాల రాజమౌళి, దండ బోయిన రమేష్, కందికొండ మల్లికార్జున్, నమతబాజీ సతీష్, బలబద్ర జితేందర్, ఓరుగంటి కరుణాకర్ రెడ్డి,తాళ్ల మహేందర్ తోటి మిత్రులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 17 ఆగస్టు 2025


# దివ్యాంగులపై కక్ష కట్టిన కూటమి ప్రభుత్వం

- కూటమి కుట్రలకు బలైపోతున్న దివ్యాంగుల జీవితాలు
- స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ బత్తల వెంకటరమణ

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** ఎన్నికల ముందు దివ్యాంగుల సాధికారాతే మా ధ్యేయం ఆత్మగౌరవమే మా లక్ష్యం అని అమలు కానీ హామీలతో దివ్యాంగులను నమ్మించి వారి ఓట్లతో గద్దెనెక్కిన కూటమి అధికారం చేపట్టిన ఆరు నెలలకే దివ్యాంగుల పట్ల కుట్రలు పథకం ప్రకారం అమలుకు నాంది పలికి సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ లకు తెర తీసి పింఛన్ దారుల అర్హతను పునర్ పరిశీలన చేసుకోమని నానా ఇబ్బందులు పెడుతూ నేడు కుట్రలో చివరి అంకానికి రావడం జరిగింది అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల 20వేల మంది దివ్యాంగులైన అర్హులు పెన్షన్లు పొందుతూ ఉంటే వారందరికీ వైకల్య పునర్ పరిశీలన చేసి వారిలో వేల సంఖ్యలో లక్షల సంఖ్యలో లబ్ధిదారులను అనర్హులుగా చిత్రీకరించి వారి జీవితాలపై ఆర్థిక మూలాలపై దెబ్బతీసే విధంగా నేడు ప్రభుత్వం కుట్రపూరితంగా పెన్షన్లు తొలగింపు ప్రక్రియకు కంకణం గట్టుకొని వైకల్యంతో ఉన్నవారికి పోలియో వ్యాధిగ్రస్తులకు వారి వైకల్య శాతంలో భారీ మార్పులు చేస్తూ ఇప్పటివరకు పర్మినెంట్ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్న వారికి వారి వైఖల్య శాతాన్ని తగ్గించి ఉదా.. 20 30 సంవత్సరాల నుండి 90% వైఖల్యం ఉన్న వారిని నేడు పునర్ పరిశీలన చేసి 60 శాతం వైకల్యాన్ని ధ్రువీకరించి టెంపరరీ సర్టిఫికెట్లు మంజూరు చేయటం చాలా దారుణం రాష్ట్రంలో ఇంత దారుణమైన పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో దివ్యాంగులకు మెరుగైన జీవన భద్రత కల్పిస్తానని ప్రభుత్వం ద్వారా అందించేటువంటి అన్ని సంక్షేమ పథకాలలో వారికి రావలసిన రాయితీలు వాటాలు ఇప్పించే దానిలో నేను బాధ్యత తీసుకొని దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తానని నన్ను నమ్మండి అని దివ్యాంగులను వంచించిన మోసం చేసిన ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనసేన అధ్యక్షులు కూడా కనీసం దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయం పట్ల నోరు మెదపకపోవడం కడుశోచనీయమని దివ్యాంగుల సమాజం మొత్తం గగ్గోలు పెడుతున్న వారికి చీమకుట్టినట్టైనా లేదు ఒక విధంగా చెప్పాలంటే దివ్యాంగుల సమాజం మొత్తం పవన్ కళ్యాణ్ వైపు చూసి కూటమి ప్రభుత్వాన్ని హక్కున చేర్చుకొని విలువైన ఓట్లు వేసి అధికారాన్ని అందించారు ఇటువంటి దివ్యాంగులను సైతం పవన్ కళ్యాణ్ మరిచిపోవటం చాలా దారుణం అని ఇప్పటికైనా ప్రభుత్వం దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి మరోసారి వారి నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని దివ్యాంగుల సమాజానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులందరికి న్యాయపోరాటం చేస్తామని వైఎస్ఆర్ సీపీ స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ బత్తల వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో అతి త్వరలోనే దివ్యాంగుల పట్ల కొనసాగుతున్న దారుణాలను వారికి జరుగుతున్న అన్యాయాలను మాజీ



ముఖ్యమంత్రివర్యులు వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి ఖచ్చితంగా అర్హులైన దివ్యాంగుల పక్షాన పోరాటం చేయడానికి వైఎస్సార్సీపీ దివ్యాంగుల విభాగం తరుపున గట్టిగా పోరాటం చేస్తుందని లబ్ధిదారులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తుందని ఈ కార్యక్రమంలో దివ్యాంగులను దివ్యాంగ సంఘాలను ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు పోయి జరుగుతున్న దాస్టికాన్ని ఎండగడతామని బత్తల వెంకటరమణ హెచ్చరించారు.

# వాగులు పొంగి... పంటలు మునిగి... రాకపోకలు నిలిచి



**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 16 :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు, వాగులు పొంగాయి. వాగుల వరదతో పంటలు మునిగాయి. లెవెల్ బ్రిడ్జిలు మునగడంతో రాకపోకలు నిలిచాయి. అత్యధిక వర్షం కురవడంతో ఆయా ప్రాంతాల్లో చెరువులు, కుంటలు నిండి మత్తడి పోశాయి. మత్తడి ఎక్కువ పోయడం వల్ల వాగుల చుట్టుపక్కల ఉన్న వరి, ప్రత్తి పంట పొలాలు మునుగడంతో రైతులు ఆందోళన చెందారు. వాగులను పరిశీలించిన స్థానిక అధికారులు తహసిల్దార్ ముప్పుకృష్ణ,ఎంపీడీవో రవి, ఎస్సై గోవర్ధన్. లేంకాల్ పల్లి గ్రామ శివారులో లెవెల్ బ్రిడ్జిపై ప్రవహిస్తున్న నీటి ప్రవాహం వల్ల రాకపోకలు నిలిచాయి. వాహనదారులు రైతులు ప్రవాహంలో చిక్కుకోకుండా ఎస్సై గోవర్ధన్ భారీ కేట్లతో, ట్రాక్టర్ డబ్బాను రోడ్డుకు అడ్డంగా పెటి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా గ్రామ సిబ్బందిని ఉంచారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సత్య శారద పొంగుతున్న వాగులను పరిశీలించి, మండల ప్రజలు అవసరమైతే తప్ప బయటికి రాకూడదు అంటూ శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదు అంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూసుకోవాలని మండల అధికారులకు సూచనలు ఇచ్చారు.

# భక్తజన సందోహంతో పులకించిన మన్యం కొండలు





**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు :** మహబూబ్ నగర్ జిల్లాలోని పేరెన్నిక గన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శనివారం జనసంద్రమైంది. శ్రీ కృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకొని జిల్లానుండే కాక ఇతర జిల్లా నుండి భక్తులు స్వామివారి దర్శనానికి మన్యం కొండకు తండోపతండలుగా తరలివచ్చారు. దీంతో భక్తజన సందోహంతో మన్యం కొండ దేవస్థానం పులకించిపోయింది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు దేవస్థానం కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే దేవాలయం అనుబంధ దేవాలయాలైన శివాలయం, దిగువకొండ వద్దనున్న శ్రీ అలివేలు మంగతాయారు దేవస్థానాల్లో కూడా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి భక్తులు స్వామి దర్శనానికి దేవాలయం వద్ద బారులు తీరారు. మొక్కుబడి గల భక్తులు స్వామివారికి తరలినాలు సమర్పించారు. అలాగే కొంతమంది దాసంగాలు కూడా సమర్పించారు. విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారిని విశేష అలంకరణ చేశారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశ పారంపర్య ధర్మకర్త అళహరి మధు సూధన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవస్థానం పురోహితులు, సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు జిల్లా పోలీసులు అప్రమత్తం



## అలెర్ట్ చేసిన జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** గోదావరి పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు, ప్రధాన రహదారుల్లో వరద పరిస్థితులను స్వయంగా పరిశీలించిన జిల్లా పోలీసులు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు.వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వరద ప్రభావిత పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ అధికారులు గోదావరి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు, ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. విభాగాల సమన్వయం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు చేపడుతోందని ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. వర్షాలు, వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జాగ్రత్తలు తప్పనిసరి గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా వాగులు, నదులు, కాలువలు, చెరువులు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. అత్యవసర సహాయం కోసం 100వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం 100 నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

# దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

## వికారాబాద్ డీఎస్పీ కార్యాలయం ధర్నా.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం పరిధిలోని నాగారం గ్రామంలో13/08/25 రోజు సాయంత్రం 4గంటలు హోటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని హోటల్ యజమాని భారతమ్మ పై భర్త పై గ్రామస్తులపై మారణాయుధాలతో దాడిచేసి పంపేందుకు ప్రయత్నించిన రాస్నం గంజాయి నిందితులపై హత్యాయత్నం కేసులు పెట్టీ అరెస్టులు చెయ్యాలి సిపిఎం రైతు సంఘం నాయకులు డిమాండ్.నాగారం గ్రామంలో హోటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని బూతులు తిట్టి భారతమ్మ పై దాడి చేస్తుండగా అడ్డుకో పోయిన భర్త అంజిలయ్య పై కర్రలతో రాళ్లతో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించిన రాస్నం గ్రామానికి చెందిన గంజాయి అమ్ముకునే వ్యక్తులు అనంతయ్య ముదిరాజు, బాలరాజు ముదిరాజు వీరి అనుచరులు 5మంది దాడిచేశారు. గ్రామస్తులు ఇరువురికి సర్ది చెప్పిన వినకుండా పైగా వారి అనుచరులకు ఫోన్ చేసి కార్లపై బైకులపై పిలిపించి 2వా సారి 20మందికి పైగా వచ్చి దాడి చేస్తుండగా అడ్డుపోయిన గ్రామస్తులపై కూడా మారణాయుధాలతో కట్టెలతో ఇనుప రాడ్లతో కొడుతూ చంపేందుకు ప్రయత్నించారు. గ్రామస్తులు అనేకమంది గాయాలపాలు



అయినారు. ధరూర్ పోలీసులకు పిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదు. 3రోజులుగా నిందితులంకోసం గాలిస్తున్నాము అందరూ దొరికిన తరువాత కేసులు నమోదు చేస్తాము. అంటూ కాలయాపన చేస్తున్న పోలీసుల పై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి జిల్లా ఎస్ పి కలెక్టర్ కు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్ చేశారు. గంజాయి అమ్ముకునే వ్యక్తులు హోటల్ యజమాని భారతమ్మ పై భర్త పై గ్రామస్తులపై దాడిచేసిన నిందితులపై హత్యాయత్నం కేసులు, మహిళను అవమానించి దాడి చేసినందుకు కేసులు పెట్టీ వెంటనే అరెస్టు చెయ్యాలి జైలుకు పంపాలని, లేనిచో ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేవీపీస్ రైతు సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు లేనిచో 18నా జిల్లా ఎస్పీ ఆఫీస్ ముందు ధర్నాకు దిగుతామన్నారు.

# అభివృద్ధి పనులను పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 16 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం లో ఎంపీ లార్డ్స్ నిధుల నుండి నిర్మిస్తున్న బోయ వాల్మీకి సంఘం భవన నిర్మాణం మరియు ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమానికి శనివారం మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ, పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి డీకే అరుణమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి చేతులు మరియు కులవృత్తులకు సంబంధించిన పథకాలని ఉపయోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మెట్టు కాడి శ్రీను, నేషనల్ కౌన్సిల్ మెంబర్ పద్మజా రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు యజ్ఞభూపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు దశరథ్, బీజేపీ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ కుర్వ రమేష్, జిల్లా నాయకులు నంబిరాజు, వెంకటేశ్వరరెడ్డి, హరినాథ్, జీ. రాములు,నరేందర్, జీ.మాసన్న, నర్సింలు యాదవ్,





బి.రాము,బాలస్వామి యాదవ్,శేఖర్, నరేష్, ఆంజనేయులు, కృష్ణాయ, మనోహర్, మహేందర్ యాదవ్, ఆకుల అంజన్న, వేణుగోపాల్, సురేందర్, లంకల్ రవి, చింతకాల లక్ష్మణ్, తిరుమలాపూర్ నర్సింలు, బాలచందర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి

- కృష్ణా ముకుందా.. మురారీ..
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు..
- ఆకట్టుకున్న చిన్నారుల కృష్ణుడు, గోపికల వేషధారణ..

**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ ) :**చిన్ని కృష్ణులు, గోపికల సందడి మధ్య శనివారం రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. హరే రామ.. హరే కృష్ణ నామస్మరణతో చిమ్మది రాజన్న సిరిసిల్లతో పాటు వేములవాడ, చందుర్తి, రుద్రంగి, కొనరావుపేట, వీర్నపల్లి మండలాలు మార్మోగింది. జిల్లాలలోని ప్రధాన ఆలయాల్లోకి భక్తులు పోటెత్తారు. గోపికలు, బాలకృష్ణుడి వేషధారణలో చిన్నారులు అలరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ కృష్ణాష్టమి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు కేరింతలు కొట్టారు...






# దంచి కొట్టిన వాన.. జలమయంగా పట్టణం

- నీట మునిగిన ఇంటిని సందర్శించిన తహసీల్దార్
- పునరావాస కేంద్రానికి తరలింపు
- ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటామని హామీ



**నేటి సాక్షి - లక్షెట్టిపేట, ఆగష్టు 16(రేగుంట ప్రసాద్) :**గత కొద్ది రోజులుగా అక్కడక్కడ బారి వర్షాలు కురుస్తుండగా పట్టణంలో శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న కుండపోత వర్షానికి పట్టణం అతలాకుతలమైంది. శనివారం లక్షెట్టిపేట పట్టణంలో 78.4 వర్ష పాతం నమోదు కాగా జాతీయ రహదారి 63తో సహా రోడ్లన్నీ నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్లన్నీ జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇది ఇలా ఉండగా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఉత్కూర్ కు చెందిన దర్శనాల శ్రీనివాస్ ఇల్లు నీట మునిగింది. ఇంటి చుట్టూ నీరు చేరి ఇంట్లోకి వచ్చాయి. శ్రీనివాస్ కుటుంబం ఇల్లు ఏమవుతుందో అని బిక్కు బిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని పిల్లలతో కలిసి పక్కవాళ్ళ ఇంట్లో తల దాచుకోగా.. ఆ వార్డు ప్రజలు, నాయకులు కలిసి స్థానిక తహసీల్దార్ కి సమాచారం అందించగా వెంటనే స్పందించిన తహసీల్దార్ సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఇంటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి యేట ఇదే పరిస్థితి ఎదురవుతుంది సార్, మేము ఎన్ని సార్లు అధికారుల కార్యాలయాల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరిగిన న్యాయం జరగట్లేదు. మాకు ఇప్పటి వరకు కనీసం ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇళ్లు కూడా రాలేదు మా పరిస్థితిని కళ్ళారా చూసిన మీరైనా మాకు న్యాయం చేయండి అంటూ దుఃఖ్రాంతులై వేడుకోగా.. బాధపడకండి ప్రభుత్వం ఉన్నది మీలాంటి వారికోసమే.. ఖచ్చితంగా మీకు న్యాయం చేస్తాను. మీకు ఇందిరమ్మ ఇళ్లు తప్పకుండా వస్తుంది ధైర్యంగా ఉండండి అంటూ తహసీల్దార్ దిలీప్ బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. వెంటనే బాధిత కుటుంబాన్ని పునరావాస కేంద్రానికి తరలించమని అధికారులను సూచించారు. పెద్దన్న పాత్ర పోషించిన తహసీల్దార్ దిలీప్ కుమార్ ను పట్టణ ప్రజలు అభినందిచారు. ఇన్నాళ్లకు మా కష్టానికి విముక్తి దొరకబోతుంది అంటూ బాధిత కుటుంబం హర్షం వ్యక్తపరుస్తూ.. ఆపద్బాంధవుగా నిలబడిన తహసీల్దార్ దిలీప్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తహసీల్దార్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను సందర్శించి తగు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్శనలో తహసీల్దార్ తో పాటు డిప్యూటీ తహసీల్దార్ మమత, ఎస్సై సురేష్ లు ఉన్నారు.

# మహిళాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) .

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ నియోజకవర్గం నవాబ్ పేట్ మండలం చించల్ పేట్ గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య తో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు గావించారు. వికారాబాద్ జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం నవాబు పేట్ మండలంలోని చించల్ పేట్ గ్రామంలో 15 లక్షలతో అంగన్వాడి భవనం, 20 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, 20 లక్షలతో పశు వైద్య ఉపకేంద్ర భవనం, 20 లక్షలతో డ్వాక్రా భవనం, 30లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, 20 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం, 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనాలను అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పంచాయత్ రా శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమం చేపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆమె అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం దోహదం చేస్తుందన్నారు. మహిళలందరిని సంఘాల్లో చేర్పించాలని, సంఘాల్లో ఉన్నవారికి రుణాలు పొందే అవకాశం ఉంటుందని, ఇప్పటికే మహిళా సంఘాలకు 26 వేల కోట్ల అప్పులు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. 800 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలు రుణాలు పొంది మరణించినట్లయితే 2 లక్షల లోన్ బీమా చేయించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తున్నాయని ఆమె అన్నారు. 15 సంవత్సరాల వారికి మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పించడం జరుగుతుందని అదేవిధంగా 60 సంవత్సరాలు దాటిన మహిళలకు కూడా సంఘాల్లో చోటు కల్పించడం జరుగుతుందని ఆమె అన్నారు. 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి పేదవాడు సన్న బియ్యంతో భోజనం చేయాలన్న సదుద్దేశంతో సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా రైతులను సన్న వడ్లు పండించేందుకు ప్రోత్సహిస్తూ క్వింటాల్ కు అదనంగా 500 రూపాయల బోనస్ ను కూడా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఆరోగ్యశ్రీ కింద వైద్యానికి 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని ఆమె అన్నారు.ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... చించలపేట గ్రామంలో పెద్ద మొత్తంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. శాఖ పరమైన ప్రజలకు సేవ చేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని ఆయన అన్నారు. గ్రామాల కనీస అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వ నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, డిఆర్డీఎ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిటిడబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రాజరత్నం, పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం, డిడబ్ల్యుఓ కృష్ణ వేణి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇఇ ఉమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి లు ఉన్నారు.

# పాలేరు రిజర్వాయర్ కు కొనసాగుతున్న వరద

## రిజర్వాయర్ అలుగు వద్ద ప్రమాదకర సెల్ఫీలు

## సెల్ఫీలు దిగడం నిషేధించబడిందని పర్యాటకులను హెచ్చరించిన పోలీసులు



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 16 :** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాలేరు రిజర్వాయర్ కు వరద కొనసాగుతుంది. ఎగువ ప్రాంతాల నుండి వరద పోటెత్తడంతో పూర్తి స్థాయి నీటిమట్టంతో అలుగు పారుతుంది.. దీంతో పాలేరు జలాశయానికి మండల ప్రజలతో పాటు పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి కూడా పర్యాటకులు వస్తున్నారు..

**సెల్ఫీలతో సందడి:** పాలేరు జలాశయం అలుగు పోయడంతో పర్యాటకులు తమ చరవాణికి పని చెపుతున్నారు.. అలుగుకి దగ్గరగా వెళ్లి ఫోటోలు , సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. అయితే సెల్ఫీల కోసం ప్రమాదకరంగా అలుగు దగ్గరకు వెళ్ళడంతో సోషల్ మీడియాలో ఆ ఫోటోలో వైరల్ గా మారాయి..


**పాలేరు జలాశయం దగ్గర సెల్ఫీలు నిషేధం :** అలుగు ఉధృతంగా ప్రవహించడం వలన సెల్ఫీల కోసం ప్రాణాలమీదకు వచ్చే అవకాశం ఉందని జలాశయం అలుగులు వద్ద పోలీసులు సెల్ఫీలు నిషేధం అమలు చేస్తున్నారు.. శనివారం సెలవు దినం కావడంతో జలాశయంకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వచ్చారు.. జలాశయం దగ్గర లస్కరులు లేకపోవడంతో పర్యాటకులు అలుగు దగ్గరగా వెళ్లి సెల్ఫీలు తీసుకున్నారు.. ఫోటోలో వైరల్ కావడంతో విషయం తెలుసుకున్న ఎస్ఐ నాగరాజు వెంటనే తమ సిబ్బందిని జలాశయం వద్దకు పురమాయించారు.. అలుగు ప్రమాదకరంగా ప్రవహిస్తునందువలన సెల్ఫీలు దిగడం నిషేధించబడిందని ఎస్సై నాగరాజు తెలిపారు.. నిషేధాన్ని పెడచెవిన పెట్టి సెల్ఫీల కోసం అలుగు దగ్గరకు వెళ్తే కేసులు కూడా నమోదు చేస్తామన్నారు..

# శ్రీశ్రీశ్రీ సిద్ది లింగేశ్వర స్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 16 :** నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం నేరడగం శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠంలో శ్రీ సిద్ధిలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ మహా స్వాముల వారు నిన్నటితో 21 రోజుల మౌన దీక్ష ముగించుకున్న శుభ సందర్భంగా స్వామివారికి శాలువతో సన్మానించి, స్వామివారిని దర్శించుకున్న మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గౌ శ్రీ.చిట్టెం రాంమోహన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

# మున్నేరు, పాలేరు రిజర్వాయర్ లను సందర్శించిన అడిషనల్ డీసీపీ



**నేటి సాక్షి పాలేరు , ఆగస్ట్ 16 :** ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా ఖమ్మం మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట మున్నేరు, పాలేరు రిజర్వాయర్ ప్రాంతాలను అడిషనల్ డీసీపీ లా %డ% అర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు,వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం ఆందిచాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు,వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

16

ఆదివారం

17 ఆగస్టు 2025


## మరికల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 16 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గోకులాష్టిమిని పురస్కరించుకొని మరికల్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీవాణి ప్రాథమిక ఉన్నంత పాఠశాల వారి ఆధ్వర్యంలో విద్యార్థుల ద్వారంలో ఆటపాటలు నిర్వహించారు. గ్రామ యువకుల ఆధ్వర్యంలో గూగుల్ అస్తిమిని సందర్భంగా భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీవాని ప్రాథమికున్నంత పాఠశాల యజమాన్యం వినీతమ్మ రెడ్డి, సిబ్బంది, నాయకులు, ఎస్ సూర్య మోహన్ రెడ్డి, వీరబశాంత్ కుమార్, ఎస్ కృష్ణయ్య, గొల్ల కృష్ణయ్య, కృష్ణారెడ్డి, చెన్నయ్య, టైసన్ రాఘవేంద్ర, హరీష్ కుమార్, మాజీ ఎంపిటిసి గోపాల్, సీమ మాసన్న, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఐక్యమత్యం ఉట్టిపడేలా కృష్ణాష్టమి సంబురాలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలు భక్తిపూర్వకంగా, ఘనంగా జరగడం ద్వారా గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది. గ్రామంలోని ప్రధాన దేవాలయం మరియు పరిసర ప్రాంతాలు పూలతో అలంకరించబడి, కాంతులలో మెరిసిపోయాయి.సాయంత్రం ప్రారంభమైన భక్తి కార్యక్రమాల్లో భక్తిగీతాలు, నృత్యాలు, కృష్ణుని లీలలను ప్రతిబింబించే నాటకాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. బాలకృష్ణుని అల్లికలు, బల్ల చిత్రాలు ఉత్సవాన్ని మరింత అందమైనదిగా మార్చాయి.ఈ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఎస్ ఐ కృష్ణసాగర్ రెడ్డి మరియు వారి బృందం కీలక పాత్ర పోషించారు. భక్తుల సురక్షత, ట్రాఫిక్ నియంత్రణ, భక్తి కార్యక్రమాల సమయపాలలో, వారు పూర్తి నిబద్ధతతో వ్యవహరించారు. వారి సహకారంతో ఉత్సవం శాంతియుతంగా కొనసాగింది.గ్రామ పెద్దలు, యువత, మహిళలు, వృద్ధులు అందరూ కలిసి ఉత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కృష్ణాష్టమి ఉత్సవం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక పునరుజ్జీవనానికి మంచి అవకాశమైంది. భక్తి, ఆనందం, కలయికతో జరిగిన ఈ ఉత్సవం గొల్లపల్లి గ్రామానికి సాంప్రదాయ పరిరక్షణలో ఒక గుర్తింపు చిహ్నంగా నిలిచింది.

## మృతుల కుటుంబాలను పరామర్శ



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల పరిధిలోని గన్నేరువరం, ఖాసీంపేట్ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పబ్బతి చంద్రయ్య, మీసం రాజేల్లయ్య మరియు కంసాని రాజవ్వ , బత్తుల సాగర్, నగునూరి లచ్చుమ్మ గార్ల కుటుంబాలను శనివారం మానకొండూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి నాయకులతో కలిసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారి కుటుంబాలకు ఎం జే ఆర్ యువ ఫౌండేషన్ తరపున ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం,5 లీటర్ల నూనె ను అందజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు నగునూరి శంకర్ ,మునిగంటి సత్తయ్య, గడ్డం సుమిత్ రెడ్డి, తాళ్లపల్లి పర్శరాము గౌడ్, బుర్ర శ్రీనివాస్, వీరగోని వెంకటేష్, బామండ్ల రాజు,నందికొండ సురేందర్ రెడ్డి,గుంటి అంజి, సుమన్, బామండ్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తేనబండ రజక కాలనీనీ సందర్శించిన చిత్తూరు ఎంపీ



- తేనబండ రజక కాలనీనీ సందర్శించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)చిత్తూరు రూరల్ :** చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు రూరల్ మండలం, తేనబండ రజక కాలనీనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్,.. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సందర్శించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను తేనబండ రజకులను స్వయంగా అడిగి తెలుసు కున్నారు. తాము పలు సమస్యలతో బాధపడు తున్నామనీ.., మా కడగండ్లను తీర్చాలంటూ .. వారికి మొరపెట్టు కున్నారు.దీనికి సానుకూలంగా స్పందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్..రజకుల ప్రతి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపుతామన్నారు. అనంతరం తేనబండ రజక కాలనీనీ కలయతిరిగి.., పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలిం చారు. రజకులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలోని పింఛన్‌దారులను మోసగిస్తున్నారు



- పెన్షన్ పెంచుతావా గద్దె దిగుతావా.
- తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ.

**నేటి సాక్షి వికారాబాద్/ పరిగి:** వికారాబాద్ జిల్లా పరిగి లో ఏర్పాటుచేసిన సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగా మాట్లాడుతూ రాష్ట్రంలోని పింఛన్‌దారులను సీఎం రేవంత్‌రెడ్డి మోసగిస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు, ఆసరా పింఛన్ రూ.4 వేలు ఇస్తామని హామీనిచ్చారని..20 నెలలు దాటినా అమలు చేయట్లేదని విమర్శించారు. పింఛన్‌దారులకు అందాల్సిన సొమ్ము.. నెలకు రూ.వెయ్యి కోట్ల చొప్పున ఇప్పటివరకు రూ.20 వేల కోట్లు పక్కదారి పట్టించారని ఆరోపించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినా పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత ఉన్న వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.15 వేల పెన్షన్ ఇవ్వాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.అధికార పక్షం అన్యాయం చేస్తుంటే ప్రతిపక్షం నోరు మెదపడం లేదు. ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి.

## ట్యూబర్ క్యూలోసిస్,చెస్ట్ డిసిసెస్ కాన్ఫరెన్స్-2025 ప్రారంభోత్సవం



### తెలంగాణా రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణు దేవ్ వర్మ వికారాబాద్ జిల్లా కు రాక.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా అనంతగిరి రిసార్ట్ కు చేరుకున్నందున రాష్ట్ర తెలంగాణా సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి గార్లు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర గవర్నర్ గారు పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ట్యూబర్ క్యూలోసిస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆద్వర్యంలో అనంతగిరి హిల్స్ హరిత రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన మూడవ తెలంగాణ ట్యూబర్ క్యూలోసిస్,చెస్ట్ డిసిసెస్ కాన్ఫరెన్స్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ వర్మగారు పాల్గొని మాట్లాడుతూ టి బి వ్యాధి నివారణ కోసము ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి,టిబి రాకుండా జాగ్రత్త పడాలి, టి బి వ్యాధి నివారణ కోసము చాల రకాల మందులు వచ్చాయన్నారు. వికారాబాద్ కి హవా మరీ జోం కి దవా , రాజకీయ నాయకులు, కవులు, పద్మ శ్రీ అవార్డు పొందిన వారు, రచయిత లు అందరిని టి బి నిర్మూలనలో బాగస్వామ్యం చేయాలన్నారు. సబ్ కా వికాస్- సబ్ కా ప్రయాస్,టి బి నిర్మూలనలో అందరు కష్ట పడితేనే అందరు ఆరోగ్యంగా ఉంటారు.రాష్ట్రానికి, దేశానికి అన్ని జిల్లా ల కంటే వికారాబాద్ జిల్లా ను రోల్ మాడల్ గా తీర్చి దిద్దాలని , ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలంగాణా టి బి చెస్ట్ డిసీసేస్



కాన్ఫరెన్స్ సందర్భంగా ఆదేశించారు. అందరికి టి బి లక్షణాల గురించి అవగాహనా కలిపించడం ద్వార త్వరగా టిబి ని నిర్మూలించవచ్చాన్నారు. టి బి ముక్త్ భరత్ కోసం ప్రతి ఒక్కరు బాద్యత గా వ్యవహరించాలన్నారు. వికారాబాద్ జిల్లా కు స్పీకర్, ఏం పి ఉండటం జిల్లా అదృష్టమన్నారు.టిబి నిర్మూలనలో జిల్లాను ఆదర్శం గానిలపాలని తెలిపారు.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టి బి జిల్లా అధికారులైన డాక్టర్ మల్లికార్జున ( మహబూబ్ నగర్) డాక్టర్ రాజు (జోగులాంబ గద్వాల్) , డాక్టర్ సుమలత (ఆదిలాబాద్) డాక్టర్ పుల్ల రెడ్డి లకు ప్రశంశా పత్రాలు, గోల్డ్ మెడల్ ,మేమొంటో లు అందజేశారు. మూడవ తెలంగాణ ట్యూబర్ క్యూలోసిస్ మరియు చెస్ట్ డిసిసెస్ కాన్ఫరెన్స్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ , చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ ఐ ఎ ఎస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, టి బి అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ సుదీర్ ప్రసాద్,దీన దయాళ్ బాగ్ ,డాక్టర్ నరేందర్,బాల చందర్ ,డాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు